నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
31 జనవరి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



## అండగా ఉంటా అధైర్యపడొద్దు

ఉమ్మడి ప్రకాశంలో భువనేశ్వరమ్మ 'నిజం గెలవాలి' యాత్ర

చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక మృతి చెందిన బాధిత కుటుంబాలకు పరామర్శ

కుటుంబాలకు ఓదార్పు, రూ.3 లక్షలు ఆర్థిక సహాయం

వివరాలు 12లో

# ఎమ్మెల్యే ఏలూరిపై దాడికి కుట్ర

మైనింగ్ అధికారులతో వైకాపా రౌడీలు - టిడిపి వర్గీయులే లక్ష్యంగా తనిఖీలు

నెంబర్ ప్లేట్లు లేని వాహనాల్లో రాక - అనుమానించి తనిఖీ చేసిన స్థానికులు

కారుల్లో కారంతో పాటు మారణాయుధాలు - తనిఖీల్లో ప్రైవేటు వ్యక్తుల రాకపై కలకలం

వైకాపా పెద్దల కక్షసాధింపు అంటున్న జిల్లా వాసులు

కక్ష సాధిస్తే కోర్టుల్లో నిలుచోవాల్సి వస్తుందని హెచ్చరించిన ఎమ్మెల్యే ఏలూరి

దొంగ ఓట్ల బండారం బయట పెట్టినందుకే ఏలూరిపై సిఎం జగన్ దాడి: వర్ల రామయ్య

సూర్యప్రతినిధి, ఒంగోలు

వైసిపి రౌడీయిజం పరాకాష్టకు చేరింది.. అధికారులతో కలసి వైకాపా రౌడీ మూకలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వైకాపా ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని క్వారీలలో తనిఖీల పేరిట నెంబరు ప్లేట్లు లేని వాహనాల్లో రౌడీమూక చేరుకొని కారం, మారణాయుధాలతో కుట్రలకు పాల్పడుతున్న సంఘటన బట్టబయలైంది. మైనింగ్ అధికారుల చాటున అసలు అధికారులు ఎవరో తెలియని పరిస్థితిలో వైకాపా రౌడీలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పై కుట్రకు పాల్పడిన సంఘటన ఉమ్మడి ప్రకాశంలో తీవ్ర కలకలాన్ని రేపుతోంది. వివరాల్లోకి వెళితే...





విజయ్‌సాయిరెడ్డితో రౌడీమూక (ఫైల్‌ఫోటో), వాహనాల్లో కారం, మారణాయుధాలు

మిగతా 3లో



## టిక్కెట్ లేదుపో.. మీ పార్టీకో నమస్కారం!

బెడిసికొట్టిన బాలినేని పంతం

ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పోటీ

వైవి సూచించిన వారికే ఎమ్మెల్యేగా ఛాన్స్

బాలినేనికి వ్యవహారాన్ని పసిగట్టిన అధిష్టానం

ప్రకాశం వైకాపా బాస్‌గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

బాలినేని రాజకీయ భవితవ్యంపై కుండబద్దలు కొట్టిన వైకాపా

వివరాలు 3లో




అశ్రునయనాలతో....

మంచికి మారుపేరు, సహనశీలి, మానవత్వం,
మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో
అందరి హృదయాలలో సుస్థిర స్థానం పొందిమాకు ఆదర్శంగా నిలిచిన
మీరు మా నుండి దూరమైన మీ మధురస్మృతులు
ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్ధిస్తూ...

సోదరులు :
శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా వెంకట క్రిష్ణారావు,
శిద్దా పాండురంగారావు, శిద్దా నాగేశ్వరరావు,
శిద్దా రాఘవరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు
రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు

కీ॥శే॥ శ్రీ శిద్దా వెంకట సుబ్బారావు గారు
మరణం : 29-01-2024

శ్రీ వాసవి గ్రానైట్స్ - చీమకుర్తి

## మహాత్మా గాంధీ వర్ధంతి కి ఘనంగా నివాళులర్పించిన నరేంద్ర వర్మ రాజు



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి వేగేశన నరేంద్ర వర్మ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం గడియార స్తంభం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**జనసేన కార్యాలయంలో ....**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ 70వ వర్ధంతి సందర్భంగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇమ్మడిశెట్టి మురళి మరియు జనసైనికులు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ బాపట్ల పట్టణ మహాత్మా గాంధీ రోడ్డు లో భావనారాయణ స్వామి దేవాలయం ముందు గాంధీ విగ్రహం ఉండేది, దానిని ఇప్పుడు అక్కడి నుంచి తొలగించి వేరొక చోట పెట్టడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తూ చరిత్రను మర్చిపోవద్దని ఇమ్మడిశెట్టి మురళి అన్నారు.

## మహాత్మకు ఎంపీ మోపిదేవి ఘన నివాళి



రేపల్లె, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ 75 వర్ధంతి పురస్కరించుకుని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మంగళవారం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరం గాంధీ మార్గంలో నడిచే స్నేహపూర్వక వాతావరణం సృష్టించాలని తద్వారా ఒకరిపట్ల ఒకరికి ప్రేమానురాగాలు కలుగుతాయి అన్నారు ప్రతి ఒక్కరం సత్యం అహింస మార్గం ఎంచుకోవాలని సూచించారు.

## షర్మిల రోడ్ షో విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, బాపట్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జెడి శీలం ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 8వ తారీకు సాయంత్రం బాపట్లలో రోడ్ షోకు విచ్చేయుచున్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విచ్చేయుచున్నారు. కావున బాపట్ల పట్టణంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు,అభిమానులు, ప్రజలు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు పటాన్ రాజేష్, మండల అధ్యక్షులు పల్లపట్ల శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రోశయ్య, పోల్ రెడ్డి, గాంధీ మహిళా అధ్యక్షురాలు దండు రేణుక, అమనుల బేగ్, నాయబ్ రసూల్, ముజు బుర్రహ్మాన్, షేక్ బుజ్జి, రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా చూడండి: జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో బాపట్ల జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించాలన్నారు జిల్లా కలెక్టర్. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, షటిల్, కోకో క్రీడలు నిర్వహణకు బాపట్లలోని మున్సిపల్ హై స్కూల్ జూనియర్ కళాశాలలో క్రీడా మైదానాలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాస్థాయి క్రీడలకు 60 టీములు 684 మంది క్రీడాకారులు హాజరు కానున్నారని వివరించారు. క్రీడాకారులకు ముఖ్యంగా వసతి, భోజన సౌకర్యాలు కల్పించాలన్నారు. బాలురు, బాలికలకు వేరువేరుగా వసతి ఉండాలన్నారు. క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు ముందస్తు ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. మండల స్థాయిలో 250 జట్లకు క్రీడలు జరిగాయన్నారు. సచివాలయాలు, మండల, నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన పోటీలలో విజేతలైన వారు జిల్లా స్థాయికి ఎంపికయ్యారని వివరించారు. ముఖ్యంగా తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడ ప్రాంగణంలో అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు. క్రీడాకారులకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ, బాపట్ల ఆర్ డి ఓ జి.రవీందర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ కె పాల్ కుమార్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ ఆర్ వి శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో కె.గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సమాజ సేవకు కొంత సమయం కేటాయించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ సమాజ సేవకు కొంత సమయం కొంత ఆర్థిక సహాయం కేటాయించాలని రేపల్లె పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం నజీర్ బేగ్ కోరారు మంగళవారం రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో యాచకులకు వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ భగవంతుడు మనకు కేటాయించిన ఆర్థిక సమృద్ధిలో కొంత భాగాన్ని నిరాశయులకు కేటాయించడం ద్వారా పుణ్యం కలుగుతుంది అన్నారు. ప్రతి ఒక్కరం అనాధలను వృద్ధులను వికలాంగులను చిన్నచూపు చూడకుండా మన శాయి శక్తుల వారికి కొంత చేయూతను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ఆనవాయితీగా చలికాలంలో దాతల సహకారంతో దుప్పట్లను పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇవే కాకుండా పదో తరగతి పరీక్షలు ఆసన్నమవుతున్న సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని కూడా అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాయి కృష్ణమాచార్యులు, నటరాజ్ వర్మ, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## 448 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 448 వ రోజు దాదాపు 330 మంది పేదలకు అన్న వితరణ చేశారు.

## రహదారి భద్రత పాటించాలి: మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి



బాపట్ల,మేజర్‌న్యూస్: 35 వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా బాపట్ల రవాణా శాఖ కార్యాలయంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రహదారి ప్రమాదాలు జరగడానికి కారణాలు మరియు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్. సీట్ బెల్ట్ ధరించి ప్రయాణం చేయాలని మితి మీరిన వేగం ప్రమాదకరమని మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు గురి కావద్దని ఆటోలలో పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకోవటం ప్రమాదకరమని అధిక లోడు తగ్గించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో రహదారి భద్రత కు సంబంధించిన వైద్యులు నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు మానవత్వంతో స్పందించి ప్రతి ఒక్కరూ 108 కి ఫోన్ చేసి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని అలాగే ప్రమాదం జరిగిన తర్వాత ప్రథమ చికిత్స ఏ విధంగా చేయాలో ఆయన ప్రయోగాత్మకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కార్యనిర్వహణ అధికారులు ఉష. రాజశేఖర్ బాబు.ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ శిక్షణ అధికారి శ్రీనివాసరావు. మరియు కార్యాలయం సిబ్బంది.ఆటో డ్రైవర్లు. విద్యార్థులు. వాహన చోదకులు పాల్గొన్నారు...

## జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి



బాపట్ల, మేజర్‌న్యూస్: అహింసావాద మార్గంలో ఏదైనా సాధించుకోగలమని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మాగాంధీ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం బాపట్ల జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ లు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ స్వేచ్ఛ వాయువులతో జాతి అభివృద్ధి చెందాలని మహాత్మా గాంధీ చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు మననం చేసుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం అహింసా మార్గంలో ఆయన చేపట్టిన ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. స్వాతంత్రం కొరకు ప్రజలందరినీ చైతన్య పరచడంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. సమాజ హితం కోరుతూ ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ, బాపట్ల ఆర్ డి ఓ జి.రవీందర్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, కలెక్టరేట్ ఏవో కె గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీ మోపిదేవి



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రపంచ మేధావి పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణ పనులను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల కాలం నుంచి అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలంటే ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయని అలాంటి వాటిని అధిగమించి ఆ మహనీయునికి గుర్తుగా కోటి 50 లక్షల రూపాయలతో అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు గత పాలకులు ఈ భవనాన్ని విస్మరిస్తే నేడు ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా అనేక పదవులను అనుభవించామని ఆయనకు ఘనమైన నివాళులు అర్పించడానికి ఈ భవనం నిర్మాణానికి పూనుకున్నామన్నారు అతి తక్కువ కాలంలోనే భవనాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని ఎంపీ తెలిపారు వీరి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్,పెద్దపల్లి జాన్ హనోక్, తలసిల శ్రీనివాసరావు (రాజుకాల్వ శ్రీను) పంచాయతీరాజ్ డిఇఇ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ను సన్మానించిన వర్కర్స్ యూనియన్ నాయకులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రామచంద్ర రెడ్డి నీ కలిసి సన్మానించిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి.దాస్, జిల్లా నాయకులు ప్రెసిడెంట్ డివి సుబ్బారావు, డి మాల్యాద్రి, సత్యవతి, సాల్మన్, అంకాలు, ఎలిజిబెత్ రాణి, కుమారి, విజయలక్ష్మి, అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా శాఖలో అవినీతి తిమింగళం

**ఆ శాఖలో ఉద్యోగి వద్దే లంచం డిమాండ్**

**రూ.1.40 లక్షలు లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుబడిన సహాయ మలేరియా అధికారి**





ఒంగోలు, మేజర్‌న్యూస్: మలేరియా శాఖలో అవినీతి తిమింగళాన్ని ఏసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఆ శాఖలో ఉద్యోగి వద్ద లంచం డిమాండ్ చేసి ఏసిబి అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. మంగళవారం ఏసిబి దాడులతో మలేరియా శాఖలో కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే...

సహాయ మలేరియా అధికారి రూ.1.40 లక్షలు తీసుకుంటూ ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. జిల్లా మలేరియా అధికారి ఏ.జ్ఞానశ్రీ ఈ డబ్బులు తీసుకోవాలని కోరటంతో తాను తీసుకున్నట్లు సహాయ మలేరియా అధికారి శీనయ్య ఏసిబి అధికారులకు చెప్పాడు. ఏసిబి అధికారులు జిల్లా మలేరియా అధికారిని విచారించి బాధితుని నుంచి లంచం అడిగినట్లు నిర్ధారణ కావటంతో ఇరువురిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్‌పి మాట్లాడుతూ దోర్నాలలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్‌గా పనిచేసిన ఇజ్రాయేల్ తనకు రావాల్సిన పిఆర్‌సి ఎరియర్స్ రూ.16.86 లక్షలు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీని సంప్రదించారు. బిల్లు మంజూరు చేయాలంటే 25 శాతం లంచంగా ఇవ్వాలని డిఎంఒ డిమాండ్ చేశారన్నారు. లంచం



ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఇజ్రాయేల్ హైకోర్టును ఆశ్రయించి, రిట్ పిటీషన్ వేశారన్నారు. పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని ఆర్‌జెడికి హైకోర్టు మెమో జారీ చేసింది. దీంతో ఆర్‌జెడి జిల్లా మలేరియా అధికారిని వివరణ కోరారన్నారు. అసంతృప్తి చెందిన జిల్లా మలేరియా అధికారి బిల్లులు మంజూరు చేస్తానని, అందులో తనకు ఇరవై శాతం ఇవ్వాలని పట్టుపట్టిందన్నారు. ఈనెల 16వ తేదీన ఇజ్రాయేల్ బ్యాంకు ఖాతాలో మొత్తం నగదు జమ అయిందన్నారు. అయితే ఈనెల 24వ తేదీ తాను అంత మొత్తం ఇవ్వలేనని ఇజ్రాయేల్ చెప్పటంతో రూ.1.40 లక్షలు చెల్లించేందుకు బేరం కుదిరిందన్నారు. లంచం ఇవ్వటం ఇష్టంలేని ఇజ్రాయేల్ తమను ఆశ్రయించారన్నారు. మంగళవారం ఉదయం బాధితుడు సహాయ మలేరియా అధికారి శీనయ్యకు రూ.1.40 లక్షలు ఒంగోలు సూపర్ మార్కెట్ వద్ద ఇస్తుండగా మాటు వేసి పట్టుకొని పరీక్షలు నిర్వహించామన్నారు. అనంతరం తమ విచారణలో జిల్లా మలేరియా అధికారి బాధితుని నుంచి లంచం అడిగినట్లు రుజువైందన్నారు. దీంతో జిల్లా మలేరియా అధికారి ఏ.జ్ఞానశ్రీ, సహాయ మలేరియా అధికారి శీనయ్యపై కేసు నమోదు చేశామని, బుధవారం నెల్లూరు ఏసిబి కోర్టులో ప్రవేశపెడతామని ఏసిబి డిఎస్‌పి వెల్లడించారు. ఈ దాడుల్లో ఏసిబి సిఐలు ఎన్ఎస్ఎస్ అపర్ణ, సిహెచ్ శేషు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిక్కెట్ లేదుపో.. మీ పార్టీకో నమస్కారం!

**బెడిసికొట్టిన బాలినేని పంతం = ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పోటీ**

**ఎమ్మెల్యేగా వైవి సూచించిన వారికే ఛాన్స్ = బాలినేని వ్యవహారాన్ని పసిగట్టిన అధిష్టానం**

**సీఎం నిర్ణయంతో ఖంగుతిన్న బాలినేని =ప్రకాశం వైకాపా బాస్‌గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి**

**సజ్జలతో.. మీకు మీ పార్టీకి ఓ నమస్కారం = బాలినేని రాజకీయ భవితవ్యంపై కుండబద్దలు**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రకాశం రాజకీయాల గత నెలరోజులుగా ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చుట్టూ తిరుగుతున్నాయి. సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి వివిధ కండిషన్స్‌తో పావులు కదుపుతూ వచ్చిన బాలినేనికి సిఎం జగన్ గట్టి షాకిచ్చారు. దీంతో బాలినేని రాజకీయ భవిష్యత్తు ఇరకాటంలో పడింది. తొలి నుంచి వైకాపా అధిష్టానం బాలినేని విషయంలో అనాసక్తిగానే ఉన్నప్పటికీ బంధువర్గం, పార్టీలో ఉన్నారనే తీరుతో బాలినేనికి అవకాశాలు కల్పిస్తూ వచ్చింది. అయితే బాలినేని తన మాట చెల్లాలనే ఉద్దేశం ప్రకాశం మొత్తం తన నియంత్రణలో ఉండాలనే లక్ష్యంతో ఉండటాన్ని గమనించిన అధిష్టానం ఇన్‌చార్జ్‌ల మార్పుతోనే బాలినేని ఉన్న ప్రాధాన్యత క్యాడర్‌కు తెలిసేలా చేసింది. ఈ కోణంలోనే బాలినేని ప్రమేయం లేకుండా కొండపి, సంతనూతలపాడు ఇన్‌చార్జ్‌లను మార్చి బాలినేని రాజకీయ సలహా తమకు అవసరం లేదనే చెప్పకనే చెప్పింది. అయితే బాలినేని వ్యవహారంలో వైకాపా అదిష్టానం ఆయన తీరుపై తొలి నుంచి గమనిస్తూనే ఉంది. అవకాశం దొరికినప్పుడల్లా సిఎం జగన్‌మోహన్‌రెడ్డిపై తిరుగుబాటు ఎగరవేడం పరిస్థితిని తనకు అనుకూలంగా మారిన తరువాత సర్దుకోవడం వంటివి బాలినేని చేస్తూ వచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోను బాలినేని ఇదే విధానం కొనసాగిస్తుండటంతో నెలరోజుల కిందటే బాలినేనికి గిద్దలూరు నుంచి పోటీ చేయాలని సిఎం జగన్ సూచించారు. అయినప్పటికి జిల్లాపై పెత్తనం కోసం బాలినేని సిఎంపై, పార్టీ అధిష్టానంపై మరలా మరలా విభేధిస్తుండటంతో పది రోజుల కిందట విజయవాడలో



మూడు రోజులు పాటు ఉన్నప్పటికి బాలినేనికి సిఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా ముఖం చాటేశారు. తాజాగా చివరి ప్రయత్నంగా ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణరెడ్డి, విజయసాయిరెడ్డిలు పలు దఫాలుగా బాలినేనితో చర్చించినా అంతర్గత ఆలోచనలు ఉన్న బాలినేని వారి సూచనలు పట్టించుకోకుండా తన పంతం నెగ్గించుకునేలా వ్యవహరించడంతో సిఎం బాలినేని విషయంలో తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈక్రమంలో సజ్జల బాలినేనితో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తెలిపిన విషయాలను తెలపడంతో బాలినేని షాక్‌కు గురయ్యారు. ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పోటీ చేస్తారని అంతేకాక ప్రకాశం బాధ్యతలు అన్ని ఇక నుంచి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చూస్తారని కుండబద్దలు కొట్టేశారు. అయితే వైకాపా అధిష్టానం ఒంగోలు ఎమ్మెల్యేగా వైవి సుబ్బారెడ్డి సూచించిన వారికి టిక్కెట్ ఇచ్చే అలోచనలో ఉంది. సిఎం జగన్ నిర్ణయాలకు కంగుతిన్న బాలినేని పార్టీ అధిష్టానంతో మీ పార్టీకి మీకో నమస్కారం అంటూ చెప్పినట్లు సమాచారం. ప్రకాశంపై పట్టుకోసం బాలినేని చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టడంతో పాటు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆదేశాలలో పని చేయడం నచ్చని బాలినేని వైకాపాకు గుడ్‌బై చెప్పే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గీయులు భావిస్తున్నారు.

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బాలినేని చేసే లొల్లికి షాక్ ఇచ్చేలా నిర్ణయం తీసుకుంది. ఎన్నికలకు ప్రతిసారి కండీషన్స్‌తో వచ్చే ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని అవసరం తమకు లేదనే సంకేతాలు ఇస్తుంది. ఈ క్రమంలో బాలినేని ప్రకాశం బాస్ కాదని.. ప్రకాశం మొత్తం ఇక నుంచి చెవిరెడ్డి చూసుకుంటారని చెప్పడంతో బాలినేని రాజకీయ భవిష్యత్తు ఇరకాటంలో పడింది.**

# ఎమ్మెల్యే ఏలూరిపై దాడికి కుట్ర



ఎమ్మెల్యే మేకతోటి సుచరితతో...



విజయమ్మతో..



మోపిదేవి వెంకటరమణారావుతో...

**మొదటి పేజీ తరువాయి** పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, వ్యాపారులపై గత కొన్ని రోజులుగా వైకాపా పెద్దల ఆదేశాలతో దాడులకు పాల్పడుతున్న అధికారులు మంగళవారం ఏకంగా వైకాపా రౌడీలను వెంటబెట్టుకొని గ్రానైట్ ఫ్యాక్టరీలలో కారం, మారణాయుధాలతో నెంబర్ ప్లేట్‌లేని వాహనాల్లో రావడం కలకలం రేపుతుంది. ఎమ్మెల్యే సాంబశివరావుపై గత నాలుగు రోజులుగా ఏపిడిఆర్ఐ అధికారులు తనిఖీలు చేపట్టి తీవ్ర ఒత్తిడ్లకు గురిచేస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ మద్దతుదారులపై వైసీపీ వేధింపుల పర్వంలో భాగంగా మార్టూరులో గ్రానైట్ పరిశ్రమలపై మైనింగ్ అధికారుల దాడులు చేశారు. ఈ సందర్భంగా మైనింగ్ అధికారులు తమ శాఖకు ఏ మాత్రం సబంధం లేని వ్యక్తులను దాడులు చేసే ప్రదేశానికి తీసుకొచ్చారు. వారి వాహనాలకు నెంబర్లు ప్లేట్లు లేకపోవడంతో అనుమానంతో వాహనాలు పరిశీలించగా అందులో కారం, కొన్ని వస్తువులు ఉండటంతో స్థానికులు అవాక్కవుతున్నారు. మైనింగ్ అధికారులు తనిఖీలు చేసేందుకు వస్తూ కారం ఎందుకు తెచ్చారని నిలదీశారు. వచ్చిన వారు విశాఖపట్నంకు చెందిన వారుగా చెబుతున్నారు. అయితే మైనింగ్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే సాంబశివరావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఇతర జిల్లాల అధికారులు రావడంపై అభ్యంతరం తెలిపారు. వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపులు సరికాదు ఉద్దేశపూర్వకంగా దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అందరికీ ఒకే న్యాయం ఉండాలని అధికారులు తీరు సరిగా లేదని హెచ్చరించారు. ఉన్నతాధికారులు చెప్పారని వేధింపులకు గురి చేస్తారా అంటూ ప్రశ్నించారు. అన్ని పరిశ్రమలపై దాడులు చేయకుండా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులపై దాడులు చేయడంలో ఆంతర్యం ఏమిటని నిలదీయగా



ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నలకు అధికారుల నోరు మెదపలేదు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదని ఇలాంటి చర్యలకు ఉపక్రమిస్తే న్యాయస్థానంలో సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.

### తప్పుడు కేసు పెట్టి వేధిస్తున్నారు: వర్ల రామయ్య

పోలీస్ అండ్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ కలిసి ఏలూరి సాంబశివరావుపై తప్పుడు కేసు రిజిష్టర్ చేసి వేధిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) ద్వారా రాజకీయ ప్రత్యర్థుల కంపెనీలపై జగన్ అండ్ కో దాడులు చేయించి కోట్లు దోచుకుంటున్నారు. అధికారికంగా కోట్లు దోచుకోవడానికి, సొంత ఖజానా నింపుకోవడానికే జగన్ కొత్త విధానాలు అవలంభిస్తున్నారన్నారు. ఇన్‌కం ట్యాక్స్ డిపార్టుమెంటుకు చెందిన రాజేశ్వర్ రెడ్డి అనే బంధువును జగన్ డీఆర్ఐ స్పెషల్ కమిషనర్‌గా నియమించుకున్నారు. పాత పుస్తకంలో ఎవరో ఏదో రాశారని, దాన్ని ఎన్నికల్లో డబ్బులు పంచినట్లుగా చిత్రీకరించి ఏలూరి సాంబశివరావుపై అక్రమ కేసు నమోదు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. దొంగ ఓట్ల భాగోతం బయట పెట్టినందుకు ఏలూరి సాంబశివరావుపై జగన్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఏలూరి లక్ష్యంగా జరుగుతున్న క్షక్షసాధింపుపై రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరి ఈ విషయంలో సమాధానం చెప్పగలరా? రాజేశ్వర్ రెడ్డి కమిషనర్‌గా డీఆర్ఐ చర్యలపై ఎందుకు పై అధికారులు మాట్లాడటం లేదని నిలదీశారు.

### ఏలూరి సాంబశివరావుపై కక్ష సాధింపు కాదా?

జగన్ చెబితేనా ఏలూరి సాంబశివరావుపై అక్రమ కేసు బనాయించారు. ఐదేళ్ల క్రితం ఎన్నికలప్పుడు ఆయనకు సంబంధం లేని, ఆయన ఎప్పుడో వదిలేసిన కంపెనీ.. ఆటోలకు 50 వేలు, బస్ ఛార్జీలు 50 వేలు, సాధారణ ఖర్చులు 50 వేలు అని రెండున్నర లక్షల రూపాయల ఎలక్షన్ ఖర్చు అని రాసి పెట్టుకుంటే ఆ స్లిప్పు పట్టుకొని తాజాగా ఎస్పీకి ఫిర్యాదు చేస్తారా? ఎలక్షన్‌లో డబ్బు పంచాడని రాజేశ్వర్ రెడ్డి ఒక నిర్ధారణకు వచ్చి లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని వర్ల రామయ్య అన్నారు.

### దొంగ ఓట్ల బండారం బయట పెట్టినందుకే దాడి

జగన్ దొంగ ఓట్ల బండారం అంతా ఏలూరి సాంబశివారెడ్డి బయట పెట్టాడు, అతన్ని వదలొద్దని జగన్ రాజేశ్వర్‌రెడ్డికి చెబితేనే ఏలూరి సాంబశివారెడ్డిపై దాడి చేశారు. ఏలూరి సాంబశివారెడ్డి వద్ద దొరికిన స్లిప్పుకి ఎలక్షన్ క్యాంపెయిన్‌కి కనెక్ట్ చేసి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలనుకుంటే ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయాలి గానీ, ఎస్పీకి ఫిర్యాదు చేయడమేంటి? ఎస్పీ కోర్టులో పిటిషన్ వేశారు. కోర్టు విచారణకు పర్మిషన్ ఇచ్చింది. దాన్ని రాద్ధాంతం చేస్తున్నారని వర్ల అన్నారు.

## నా స్థాయిని నేను దిగజార్చుకోలేను



రేపల్లె, మేజర్‌న్యూస్: తన 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో అనేక పదవులను చేపట్టానని ప్రస్తుతం దేశంలోనే అత్యున్నత సభలో సభ్యులుగా ఉన్నానని తాను ఆ స్థాయి నుంచి కింద స్థాయికి వచ్చి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయలేనని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మరోసారి తెలిపారు రేపల్లె పట్టణంలో డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎంపీపీ స్థాయి నుంచి ఎమ్మెల్యే, మంత్రి, ఎమ్మెల్సీ,, రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఇలాంటి అనేక పదవులను అధిరోహించానని అయితే ఇటీవల రాజకీయాలలో చోటు చేసుకున్న పరిణామంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుల ప్రాతిపదికన డాక్టర్ ఈవూరి గణేష్ ను ఇన్చార్జిగా నియమించారని ఆయన విజయానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని అధిష్టానం ఆదేశాలను శిరసా వహిస్తానని ఎంపీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో తనకు ఎమ్మెల్యేగా పోటీ చేసే ఆలోచన లేదని ఆ విధంగా పోటీ చేయడానికి ముందుకు వచ్చి తన అత్యున్నత స్థాయిని దిగజార్చుకోలేనని తెలిపారు. ప్రతి ఒక్కరం రెండో పర్యాయం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతున్నారని ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ ఆదేశాలకు పాటిస్తూ డాక్టర్ గణేష్ విజయానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని ఆయన కోరారు.

## గాంధీజీ బోధనలు నిత్య నూతనం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: గాంధీజీ 76వ వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ మహాత్మ గాంధీ సిద్ధాంతాలు ఎల్ల కాలాలలో,అన్ని దేశాలకు నిత్య నూతనమైనవి. ఆయన బోధనలు అజరామరమైనవి. అవి ఎన్నటికీ ప్రాసంగికత కోల్పోవు. గాంధీజీ ఒక్క భారతదేశనికే కాక ప్రపంచవ్యాప్తంగా ఆదర్శనీయుడు. పలు దేశాల నాయకులు ఆయన నుండి స్ఫూర్తి పొందారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిప్యూటీ తహసిల్దార్ కే. శ్రీదేవి, సర్వేయర్.మాధవి, సిబ్బంది భవానీ, శ్రీనివాస్, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీకి సిపియం నేతలు నివాళి




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: గాంధీజీ 76వ వర్ధంతి సందర్భంగా సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో ఉన్న గాంధీ విగ్రహానికి సి.పి.యం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ముందుగా విగ్రహానికి సి.పి.యం మండల సీనియర్ నాయకుడు కోదాటి కోటేశ్వరరావు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బంకా సుబ్బారావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, మత సామరస్యం కోసం పోరాడిన మహాత్ముడు గాంధీజీ అని అన్నారు. దేశ స్వాతంత్రోద్యమంలో భాగస్వామ్యం కాని, సామ్రాజ్య వాదులకు అనుకూలంగా వ్యవహరించిన ఆర్.ఎస్.ఎస్ దేశానికి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. దేశంలో మత విద్వేషం సృష్టి స్తున్నారు. రాష్ట్రానికి త్రీవ్ర అన్యాయం చేసిన బి.జె.పికి అధికార వైఎస్ఆర్ సీపీ, ప్రతిపక్ష టి.డి.పి, జనసేనలు మద్దతు తెలపడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యన్.వెంకటేశ్వర్లు, కె.జయరాం, కె.రామక్రిష్ణారెడ్డి, యం.సుబ్రమణ్యం, టి.ప్రభుదాసు, టి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళకు ఆర్థిక సహకారం అందించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడానికి తద్వారా తమ కుటుంబాలను ఆర్థిక ఇబ్బందుల నుంచి ఉపశమనం కలిగించడానికి ఆసరా పథకాన్ని ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలోని శ్రీ సీత రామయోగిని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వై ఎస్ ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం నవరత్నాల సృష్టికర్త యంగ్ అండ్ డైనమిక్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ఆశయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారని తెలిపారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఆసరా పథకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించుకునేలా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ఆసరా పథకం కింద పట్టణంలో మహిళలకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా ఇప్పటికీ 664 గ్రూపులకు నాలుగు విడతలుగా 22 కోట్ల 17 లక్షల రూపాయలను డ్వాక్రా అక్కచెల్లెళ్ల ఖాతాలో నేరుగా జమ చేశారు అన్నారు. పట్టణంలో వై.యస్.ఆర్. ఆసరా పథకం నాలుగవ విడత కార్యక్రమం వారోత్సవాల సందర్భంగా అర్హులైన స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 5,51,68,923 కోట్ల చెక్కును అందజేశారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని మహిళలకు పిలుపునిచ్చారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు నిరంతరం శ్రమిస్తున్న నవ యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండో పర్యాయం ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని స్థానికంగా సీఎం ఎవరు నిర్ణయిస్తే ఆ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైయస్సార్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షుడు గడ్డం రాధ కృష్ణ మూర్తి, పట్టణ ప్రథమ పౌరురాలు కట్టమంగ, మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా అధికారిని సుగుణ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మార్కాపురం నుండే నారాయణరెడ్డే పోటీ చేస్తాడు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక కంభం సెంటర్ సెంటర్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మార్కాపురం క్లస్టర్ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ దినపత్రికలో ప్రచురించిన కందుల ఇంట్లో టికెట్లు మంట అని దానిపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన సొంత బాబాయిని చంపించిన వ్యక్తి తన సొంత చెల్లెలే షర్మిల భయపడి కాంగ్రెస్ గూటిలోకి చేరి పిసిసి అధ్యక్ష పదవిని చేపట్టారు. ఆమె సంధించే ప్రశ్నలకి సమాధానం చెప్పలేని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగాన్ని నడిపిస్తున్న రాష్ట్ర మహిళాలను మీరు రాష్ట్ర మహిళలను ఎలా కాపాడు తారని ప్రశ్నించారు. మీరు చేస్తున్న పరిపాలనపై మేం ప్రశ్నిస్తే ప్రతిపక్షాల పై అక్రమ కేసులు పెట్టే రాష్ట్ర ముఖ్యమంత్రి మొదటిసారిగా చూస్తున్నామ న్నారు. రాజకీయ నాయకులను ఒక చోట నుంచి ఇంకో చోటికి ట్రాన్స్ఫర్ చేసే ముఖ్యమంత్రి ఇదే మొదటిసారిగా చూస్తున్నామని అన్నారు. రాబోయే ఎన్నికలలో మార్కాపురం నుంచి టిడిపి తరపున మాజీ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి పోటీకి సిద్ధమని అన్నారు.రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్కడ బహిరంగ సభ నిర్వహించిన లక్షలాది ప్రజల్లో వచ్చి ఆశీర్వదిస్తున్నారు రాబోయే ప్రభుత్వం మాదే టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మార్కాపురం జిల్లా చేస్తామని వెలుగొండ ప్రాజెక్టుకు పూర్తి చేస్తామని పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయ కులు తాళ్లపల్లి సత్యనారాయణ, కనిగిరి బాల వెంకట రమణ, డాక్టర్ మౌలాలి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు దర్శికి ఎమెల్యే మద్దిశెట్టి రాక



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ బుధవారం దర్శికి రానున్నారు. తన రాజకీయ భవిష్యత్ పై కార్యకర్తలు, నాయకులతో చర్చిస్తారని సమాచారం. దర్శి నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్‌గా బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ప్రస్తుతం నియోజకవర్గంలోని కొందరు సర్పంచులు, యంపిటిసిలు, కౌన్సిలర్‌లు, పార్టీ అధ్యక్షులు, నాయకులు బూచేపల్లి దగ్గరకు వెళ్ళటం కాని ఆయన చేపట్టే కార్యక్రమం లలో పాల్గొనకుండా దూరం గానే ఉంటున్నారు. మద్దిశెట్టికి ఒంగోలు పార్లమెంట్ వైకాపా అభ్యర్థిగా టికెట్ ఇస్తారనే ప్రచారం జరిగింది. ఒంగోలు పార్లమెంట్‌కు చంద్రగిరి ఎమెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డికి టికెట్ దాదాపుగా ఖరారు అయినట్లు ఊహగనాలు వస్తున్నాయి. దీనితో మద్దిశెట్టికి ఒంగోలు పార్లమెంట్ సీట్ దాదాపుగా లేనట్లే అని పలువురు అంటున్నారు. నెల రోజులు తర్వాత నియోజకవర్గానికి వచ్చి సమావేశం ఏర్పాటు చేసి ఏమి మాట్లాడుతారు, ఏ నిర్ణయం తీసుకుంటారుఅనేది దర్శిలో హాట్ టాపిక్‌గా మారింది. తన అనుచరులకు ఏ సందేశం ఇస్తాడు. మద్దిశెట్టి రాజకీయ భవిష్యత్‌పై ఏవిధమైన నిర్ణయం తీసుకుంటారో, తన వర్గీయులు, అనుచరులు కు ఏమి సందేశం ఇస్తాడో అనేది రాజకీయ నాయకులకు కలవరని గురిచేస్తున్నాయి. ఏది ఏమైనా నియోజకవర్గం ప్రజలు కు బుధవారం ఒక క్లారిటీ రానుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## కమిషనర్ విజయసారథికి ఘనంగా వీడ్కోలు



రేపల్లె,మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణాభివృద్ధిలో కీలక పాత్ర పోషించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కావడానికి కమిషనర్ విజయ సారది నిరంతరం కృషి చేశారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభ కార్యక్రమంలో కమిషనర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఎందరో అధికారులను చూశానని కానీ విజయ సారధి కి ఉన్న నిబద్ధత ఎవరిలో కనపడలేదన్నారు. కార్యాలయం లో పని నిమిత్తం ఎలాంటి వారు వచ్చిన వారికి సహాయం చేయడంలో తనకు తానే సాటిని ఆయన తెలిపారు. ఇలాంటి అద్భుతమైన పరిపాలన అందించిన కమిషనర్ బదిలీపై వెళ్లడం కొంతమంది బాధాకరం అయినప్పటికీ ఎన్నికల నిబంధన ప్రకారం వెళ్లక తప్పదని రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీ విజయం సాధించి మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని అప్పుడు విజయ సారధిని రేపల్లెకు తీసుకు వస్తానని ఎంపీ మోపిదేవి తెలిపారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది సర్పంచులు విజయ సారధిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ, వైస్ చైర్మన్ లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తనుగుంట్ల కాశీ విశ్వనాథ్ గుప్త, కమిషనర్ భూపాల్ రెడ్డి, పెటేరు గ్రామ వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ కనపర్తి రవి కిరణ్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు నెహ్రూ లక్ష్మి ప్రభాకర్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ పరిద్, అంబేద్కరిస్ట్ దారం సాంబశివరావు, మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్త దాతలే ప్రాణదాతలు



దర్శి, మేజర్‌న్యూస్: రక్త దాతలే ప్రాణదాతలు అని యువతి యువకులు రక్తదానం చేసి తోటివారి ప్రాణ లను కాపాడాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కోరారు. దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రక్తదాన శిబిరంను ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె తనయుడు మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డి ప్రారంభిం చారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సౌజన్యంతో రక్త దాన శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి



దర్శి, మేజర్‌న్యూస్: అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య కోరారు. దర్శి నగర పంచాయతీ కౌన్సిల్ అత్యవసర సమావేశం మంగళవారం చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అధ్యక్షతన నగర పంచాయతీ కార్యాలయం నందు జరిగినది. ఈ సమావేశము నందు దర్శి నగర పంచాయతీ 2023-24 సంవత్సరం సవరించిన బడ్జెట్, 2024-25 ఆదాయములు, వ్యయముల బడ్జెట్ గురించి చర్చించి ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు గర్నెపూడి స్టీవెన్, తలారి కోటయ్య, కమిషనర్ వై. మహేశ్వరరావు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిలుమూరు ఆంజనేయ స్వామి వారికి నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం లో నారా భువనేశ్వరియాత్ర చిలుమూరు గ్రామం లో ఉన్నఆంజనేయ స్వామి వారికి మాజీ ముఖ్యమంత్రి ,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యాత్రలో పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు నక్కా ఆనందబాబు, టీడీపీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూధన్ ప్రసాద్, టీడీపీ కొల్లూరు మండల అధ్యక్షులు మైనేని మురళి పాల్గొని స్వాగతం పలికారు.చిలుమూరు నుండి బయలుదేరి భట్టిప్రోలు మండలం మీదుగా భారీ ర్యాలీతో చెరుకుపల్లి కి చేరారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న మర్చిపోతే మన జీవితాలు రోడ్డు పాలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని చినపులివర్రు గ్రామము లో కొద్ది నెలలులో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ఉద్దేశించి మహిళల తో జగన్ అన్న పరిపాలన లొ ప్రతిఇంటికి జరిగిన మంచి వివరిస్తూ ఇంత మంచి చేసిన జగనన్నని మర్చిపోతే మన అందరి జీవితాలు రోడ్డు పాలు అవుతాయని ఎన్నికల వేళ ఎవరు ఎన్ని చెప్పినా నమ్మవద్దని జగన్ ఆన్న మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మన జగనన్న పంపిన అభ్యర్థి వరికుటి అశోక్ కిమద్దతు గా నిలబడాలని వాలింటర్ల సారథ్యం లొ జరిగిన మహిళల సమావేశం లో సచివాలయం కన్వీనర్ మాతంగి రత్న కుమార్ అన్నారు. ఈ సమావేశం లో సచివాలయం కన్వీనర్ దున్న వేదవతి, కనపర్తి సుమలత, మాతంగి నీలిమ, కసుకుర్థి పవన్, బాణాల రవి, ఉప్పల వేంకటేశ్వర రావు మరియు మహిళలు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ ప్రాంతాలపై దాడులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లపు ఊటను ధ్వంసం చేశామని నగరం సెబ్ సీఐ అర్.యు.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. మంగళవారం అయన మాట్లాడుతూ నగరం సెబ్ స్టేషన్ పరిధిలోని నిజాంపట్నం మండలంలోని దింది అదవల గ్రామం సమీపంలోని రొయ్యల హేచరిస్ కి దగ్గర లోని మడ అడవుల ప్రాంతంలో దాడులు నిర్వహించి సుమారు 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని చెప్పారు.నగరం సెబ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా నాటు సారా తయారు చేసిన, అమ్మకాలు జరిపిన వారి పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ దాడిలో సెబ్ ఎస్ఐ ఏ.శేషమ్మ, సెబ్ సిబ్బంది శివకృష్ణ, సుందరయ్య పాల్గొన్నారు.

## వెంకట రెడ్డికి బూచేపల్లి ఘన నివాళి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్త పాలెంలో పార్టీ కార్యకర్త హార్ట్ అటక్‌తో మృతి చెందారు. తల్లపురెడ్డి వెంకట రెడ్డి మృతి చెందారు. ఆయన మృత దేహాని సందర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

# బాలల శ్రేయస్సుకు కారణకర్తలు కండి

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి. పద్మావతి**



బాపట్ల, మేజర్‌న్యూస్: బాలల హక్కుల పరిరక్షణ, వారి శ్రేయస్సును కాంక్షించేలా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రణాళికాయుత అడుగులు వేయాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి అన్నారు. బాపట్ల జిల్లా పర్యటనలో ఉన్న పద్మావతి బాపట్ల జిల్లా కలెక్టరేట్ స్పందన కార్యాలయంలో డి ఆర్ ఓ వెంకటరమణ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె ఉమ, బాపట్ల జిల్లా ఏ ఎస్ పి మహేష్, డిప్యూటీ డి.ఇ.ఓ శ్రీనివాస్, డి ఐ ఓ వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమం కి అధ్యక్షత వహించారు. జిల్లాలోని కేజీబివి ప్రిన్సిపల్స్, మోడల్ స్కూళ్లు, గురుకుల పాఠశాలు, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ, బి.సి, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల వార్డెన్లు, విద్యా శాఖ,స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి, బాపట్ల ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ. బి.శైలజ, పోలీస్ శాఖాధికారులు, రోడ్డు రవాణా సంస్థ అధికారులు, ఎండౌస్మెంట్ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగ ఇంచార్జ్ డిసిపిఓ పి.పురు షోత్తం, కౌన్సిలర్ జి. రోజిలిన్ , సోషల్ వర్కర్ పి. సులోచన, అవుట్ రీచ్ వర్కర్ డి. రాము, తదితరులు ఈ సమీ క్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పద్మావతి ఆయా విభాగాల్లో అమలౌతున్న బాలల హక్కులు, వారి సంక్షేమానికి చేపడుతున్న చర్యలుపై పూర్తి సమాచారాన్ని రాబట్టే ప్రయత్నం చేశారు, సంభందిత లెక్కలు, నివేదికల పై చర్చించారు.అనంతరం ఆయా విభాగాధిపతులు, ఉన్నతాధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బాలల హక్కు ల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర వ్యాప్త పర్య టనలు జరుపుతోందని అన్నారు, ఎక్కడ బాలల హక్కుల ఉల్లంఘనలు కు పాల్పడతారో అక్కడ ప్రత్యక్షంగా, పరోక్ష ంగా తనదైన శైలిలో అడుగులు వేస్తుం దని అన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బం దిపై డేగ కళ్ళతో గమనించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నట్టు తెలిపారు, అంతిమంగా బాలల హక్కుల పరిరక్షణలో రాజీ లేని సేవలే ఏకైక లక్ష్యంగా కర్తవ్య నిర్వహణలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పనిచేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం బాలల హక్కుల అమలు జరపాలని, తద్వారా బాలల భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని విద్య ద్వారా నే సోషల్ జస్టిస్, సమానత్వం సాధ్యం అన్నారు. వీఆర్వో వెంకట రమణ మాట్లాడుతూ డ్రాప్ అవుట్స్, ఇర్రెగ్యులర్ విద్యార్థుల మీద ప్రత్యేక దృష్టి సారించాలని, బాల్యవివాహాలని క్షేత్రస్థాయిలో నిరోధించేందుకు చర్యలు చేపడు తున్న ట్లు, మంచి స్పర్శ చెడు స్పర్శ గురించి విద్యార్థులకు మహిళా సం రక్షణ కార్యదర్శిల ద్వారా జిల్లాలో అవగాహన కలిగిస్తున్నట్లు ఐసిడిఎస్ ద్వారా, పోలీస్ ద్వారా రక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తదుపరి ఎస్ సి పి సి ఆర్ మెంబర్ అయిన బి. పద్మావతి బాపట్ల జిల్లా ఏరియా హాస్పిటల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె ఉమ,బాపట్ల ఏరియా హాస్పి టల్ సూపరింటెండెంట్ కె.సిద్దార్థ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు పాల్గొన్నారు.

## మానవత్వం చూపిన 2009 బ్యాచ్ కానిస్టేబులు: అభినందించిన ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: మరణించిన సహోద్యోగి కుటుంబానికి తోటి బ్యాచ్ పోలీసులు అండగా నిలవడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. నిజాంపట్నం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన 2009 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ మోపిదేవి చలపతిరావు జూన్ 23న లివర్ సమస్యతో మరణించినాడు. అతడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 2009 బ్యాచ్ కు చెందిన తోటి సిబ్బంది అందరూ కలిసి రూ.2,44,000/- నగదును జమచేశారు. ఆ మొత్తాన్ని జనవరి 30న జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నందు ఎస్పీ చేతుల మీదుగా చలపతిరావు భార్య శ్రావణికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి కుటుంబం యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ లను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. పోలీసు శాఖ వారికి అండగా నిలుస్తుందని, ఏదైనా సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ చనిపోయిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమంకు అన్ని చర్యలు తీసుకొని వారికి అన్నీ విధాల అండగా ఉంటానని తెలిపారు.అనారోగ్యంతో మరణించిన సహోద్యోగి కుటుంబానికి తోటి బ్యాచ్ పోలీసులు ఆర్థిక సహాయం అందించి అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రంలో 2009 బ్యాచ్ కి చెందిన కామిస్టేబుల్ లు సాయికుమార్, శివ శంకర్, నరేష్, జానకి, స్వప్నా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలలోగిద్దలూరు క్రీడాకారుల ప్రతిభ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయి టెన్నిస్ ఛాంపియన్ పోటీలలో బాలబాలికల విభాగంలో గిద్దలూరు క్రీడాకారుల ప్రతిభ కనబరిచెను. 2023 సంవత్సరంలో యూత్ స్పోర్ట్స్ రిక్రియేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలలో బాలబాలికల విభాగాలకు సంబంధించి నిర్వహించిన రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలలో దాదాపు 1073 మంది టెన్నిస్ క్రీడాకారులు పాల్గొన్నారు వీరిలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన 50 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. వీరిలో గిద్దలూరుకు చెందిన 7 మంది క్రీడాకారులు భావనాదేవి, సనాకౌసర్, యశోదాదేవి, చంద్రమౌళి, నాగ్,సాహెల్, కుర్షిద్ ఎంపికైనారు. ఈ సందర్భంగా గిద్దలూరు టెన్నిస్ కోర్టులో ఏర్పాటుచేసిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జీకే మోహన్ రెడ్డి మాట్లాడుతూ టెన్నిస్ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి సోదర భావంతో టెన్నిస్ క్రీడలో మరింత ప్రతిభ ప్రదర్శించాలన్నారు. గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రంగారెడ్డి మాట్లాడుతూ టెన్నిస్ క్రీడలు శరీరానికి ఆరోగ్యాన్ని, మానసిక ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి త్రిమూర్తి రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గిద్దలూరు కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ కోచ్ మురళీ మోహన్ రెడ్డి, విశ్వభారతి స్కూల్ కరస్పాండెంట్ రంగస్వామి రెడ్డి, అసోసియేషన్ కార్యదర్శి రాఘవులు టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నదాతకు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఇటీవల కాలంలో మండలంలోని ఆళ్లవారిపాలెం గ్రామానికి కురేటి అశోక్ రామదాసు చెందిన వరికుప్ప ప్రమాదవశాత్తు దగ్ధమైంది. మంగళవారం రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ రామదాసు ను పరామర్శించారు. ప్రమాద ఎలా జరిగిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి తన సొంత నిధుల నుండి 40 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.కుమార్ స్వామి మల్లాది రామకృష్ణ దివి రాంబాబు ఎం ఆర్ కే మూర్తి నాగుల పున్నారావు కేసన రామకృష్ణ తాత ఏడుకొండలు వీరంకి వెంకట శివ పిట్టు బాబురావు ఉప్పాల సాంబయ్య కూరేటి శ్యాంసుందర్ ఆళ్ల భాను ఉప్పాల నాగేశ్వరావు ఉప్పాల గుడారంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దండమూడి ధరణి సేవలు అమోఘం



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో ముందుటారని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. మంగళవారం రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి విచ్చేసిన ఆమె ఇటీవల కాలంలో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలో పరిటాల యవసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో అత్యధిక యూనిట్ల రక్తాన్ని రాష్ట్రస్థాయిలో ఎన్టీఆర్ ట్రస్ట్ వారికి అందజేసిన సందర్భంగా భువనేశ్వరి ధరణి కుమార్‌కు మెమోంటో అందజేసి ప్రత్యేకంగా అభినంద న లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ బాధ్యతలు స్వీకరణ



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణ పురపాలక సంఘ నూతన కమిషనర్ గా భూపాల్ రెడ్డి బాధ్యతల స్వీకరించారు గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన విజయ సారధి బదిలీపై చీరాలకు వెళ్లారు అక్కడ విధులు నిర్వహిస్తున్న భూపాల్ రెడ్డి రేపల్లె కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు వీరికి కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలని ఇచ్చి స్వాగతం పలికారు.

# సైకో ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

## - ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్ న్యూస్: రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సైకో ప్రభుత్వాన్ని గద్దె దించాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

జొన్నతాళి క్యాంపు కార్యాలయంలో మంగళవారం జె పంగులూరు మండలంలోని కోటపాడు గ్రామ తెలుగుదేశంపార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ నీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఓటరు నమోదు, ఓటరు జాబితా పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో వైసీపీ పాలనతో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయి, జగన్ పాలనలో నలిగిపోతున్న ప్రజలకు న్యాయం జరిగేలా చేయాలన్నారు. గ్రామస్థాయిలో పోరాటం చేయాలని జగన్ రెడ్డి తన అసమర్థ, స్వార్థపూరిత విధానాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దెబ్బతీశారని అన్నారు. అందరూ ఐకమత్యంతో పనిచేసి సైకో ప్రభుత్వాన్ని



గద్దె దించాల్సిన అవసరం ఉందని ఆదిశగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో ఘనంగా గాంధీ వర్ధంతి కార్యక్రమం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన



చిత్రపటానికి పూలమాలవేసికందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, వడ్డెళ్ళ రవిచంద్ర, కొత్తూరి వెంకట సుధాకర్, పబ్లిశెట్టి రాజా, కోటా కిషోర్, షేక్ సలాం, కల్లూరి వెంకటేశ్వర్లు, గుమ్మ శివ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## టి.వి.యస్ సుందరం కంపనీ లో ఉద్యోగాలను పొందిన ప్రకాశం విద్యార్థులు

కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో టీవీఎస్ సుందరం ఫాస్ట్యార్స్ లిమిటెడ్ కంపెనీ మెకానికల్ ఫైనల్ ఇయర్ మెకానికల్ విద్యార్థులకు ఆన్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించింది. 20 మంది విద్యార్థులు



ఉద్యోగ అర్హతను సాధించి ఆఫర్ లెటర్స్ ను అందుకున్నారని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ ప్రకటించారు. ప్రత్యేకంగా మెకానికల్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించే ఉద్దేశంతో డ్రైవ్ ను నిర్వహించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సుందరం కంపేనీ 2.5 లక్షల ప్యాకేజీతో ఫిబ్రవరి మాసం నుండి ఇంటర్న్‌షిప్ మరియు ఉద్యోగ అవకాశాన్ని చెన్నై లొకేషన్ లో కల్పించిందని మెకానికల్ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి డాక్టర్ పున్నారావు తెలిపారు. విద్యార్థులకు కళాశాల కరస్పాం డెంట్ కంచర్ల రామయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ రవికుమార్, వైస్ ప్రిన్సి పాల్ వరపర్ల హరిబాబు మరియు అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

## పంగులూరు రోటరీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి

పంగులూరు, మేజర్ న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్య స్థాపనకు అందరూ కృషి చేయాలని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చిలుకూరి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పంగులూరులోని రోటరీ భవనం దగ్గర జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి రోటరీ క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. గాంధీ చూపిన శాంతి, అహింసా మార్గంలో పయనిస్తామని ఈ సందర్భంగా విగ్రహం ముందు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య మాట్లాడుతూ, గాంధీ చూపిన మార్గంలో ప్రజలంతా నడవాలని, శాంతి సమాధానాలు కలిగి తోటి వారికి సాయపడే విధంగా పనిచేయాలని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితుల్లో మహాత్మా గాంధీ సూచించిన శాంతి సందేశం



దేశానికి అవసరమన్నారు. దేశాన్ని మంచి మార్గంలో నడిపేందుకు యువత ముందుకు రావాలని రోటరీ క్లబ్ ట్రెజరర్ గుర్రం ఆంజనేయులు అన్నారు. అనంతరం గాంధీ విగ్రహం ముందు ప్రమాణం చేశారు. అంతకుముందు పంగులూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పంగులూరు సెక్రటరీ షేక్ కాలేషా వలి, సభ్యులు జాగర్లమూడి సుబ్బారావు (జె .కే.సి), పోలిశెట్టి సీతారామయ్య, క్లబ్ మాజీ అధ్యక్షులు ఏనికపాటి శ్రీనివాసరావు, గుడిపూడి రామారావు, మూలవీసాల ఉమామహేశ్వరరావు ( ఉమ్మయ్య) పలువురు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడలు ద్వారా యువత సత్తా చాటారు

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియోజకవర్గస్థాయిలో జరిగిన ఆడదాం ఆంధ్ర క్రీడల ముగింపు సందర్భంగా చివరి రోజు మంగళవారం నియోజకవర్గస్థాయిలో వివిధ రకాల క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధాన కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం ,మున్సిపల్



కమిషనర్ డివిఎస్ నారాయణరావు, రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం కార్యదర్శి తమ్మినేని సుజాత బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలు దిగ్విజయం అయ్యాయన్నారు. క్రీడాకారులకు సౌకర్యాల పరంగా ఎటువంటి లోటు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభగల క్రీడాకారులు ఉన్నారని, సరైన ప్రోత్సాహం లేక వారి ప్రతిభ మరుగున పడిపోయిందన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర ద్వారా వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామీణ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు జరిగిన క్రీడలు విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులకు మున్సిపల్ చైర్మన్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్ దేవరాజు, మార్కెట్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, విజేత కాలేజి ప్రిన్సిపాల్ అరుణోదర్, పీసీపల్లి మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ బుర్ర రెడ్డి, గృహ సారథులు నాగూర్ బి, భారతి, సోషల్ మీడియా కన్వీనర్ మన్సూర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు నారా భువనేశ్వరి పర్యటన

కొండపి, మేజర్‌న్యూస్: నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేసి ఖైదు చేసిన కారణంగా మనస్తాపం చెంది శివైక్యం చెందిన వ్యక్తుల కుటుంబాలను అధినేత సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించనున్నారు. నియోజకవర్గంలోని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల కార్యవర్గ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈనెల 31న మధ్యాహ్నాం 2 గంటలకు టంగుటూరు టోల్ ప్లాజా వద్ద కొండపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వాగత కార్యక్రమం, మధ్యాహ్నాం 2:30 గంటలకు టంగుటూరు గ్రామానికి చెందిన దుగ్గినేని అరుణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించుట, మధ్యాహ్నాం 3:30 గంటలకు కొండపి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన జంగాల అంజయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారన్నారని నేలపాటి బ్రహ్మయ్య చౌదరి కొండపి నియోజకవర్గ టీడీపీ మీడియా కోఆర్డినేటర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు

### - ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్: సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో నైనా ప్రభుత్వానికి, జగన్ కు బుద్ధి రావాలని అన్నారు. ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు వెంటే ఉంటారన్నారు. జగన్ ఒక సైకోలాగా



వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. వందల కోట్లు ఖర్చుపెట్టి సుప్రీంకోర్టుకు వెళ్లి భంగపడ్డాడని తెలిపారు. దేశంలో మహిళలపై జరుగుతున్న నేరాలలో ఆంధ్రప్రదేశ్ ఆరవ స్థానంలో ఉందని, రాష్ట్రంలో ప్రతిరోజు కనీసం 70 కేసులు నమోదు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను రా కదలిరా కార్యక్రమం ద్వారా చంద్రబాబు నాయుడు ఎత్తి చూపుతున్నారని అన్నారు. నెలరోజులపాటు అవిశ్రాంతంగా జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పోరాట యోధుడు చంద్రబాబు నాయుడు అని, సభలకు హాజరైన ప్రజానీకాన్ని చూస్తే ప్రజల మద్దతు చంద్రబాబుకు ఎలా ఉందో అర్థం అవుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో రైతుల ఆత్మహత్యలు ఎక్కువయ్యాయని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రైతుల రుణభారం ఏపీ రైతులపైనే ఎక్కువగా ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన అన్న క్యాంటీన్లు, చంద్రన్న భీమా, వ్యవసాయ రాయితీలు, విదేశీ విద్యతో పాటు మరో 100 పథకాలను తొలగించి పేదలకు ద్రోహం చేశారని దుయ్యబట్టారు. రాబోయేది తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వమని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## దళిత కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ

### - రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే స్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పేద దళిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన సంఘటన మండల పరిధిలోని బింగినపల్లి దళిత కాలనీలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు బింగినపల్లి దళిత కాలనీకి చెందిన మేడిద బాలకోటయ్య(43) ఐస్ అమ్ముకొని కుటుంబాన్ని పోషించేవాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగిలి బాలకోటయ్య మరణించాడు. బాలకోటయ్య తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో కొండేపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి చొరవ తీసుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి 2 లక్షల రూపాయల ప్రమాద బీమాను మంజూరు చేయించిబాలకోటయ్య కుటుంబానికి అండగా నిలిచారు. పేదరికంలో ఉన్న తమ కుటుంబానికి అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీకి, కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామికి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణకు బాలకోటయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నారా భువనేశ్వరికి స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు,మహిళలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మంగళవారం నారా భువనేశ్వరి బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా ఉదయం చిలుమూరు ఉభయ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం వద్దకు వచ్చిన భువనేశ్వరికి ముందుగా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, స్థానిక టిడిపి నాయకులు సాధర స్వాగతం పలికారు. దేవాలయంలో ఆలయ అర్చకులు ఆమెకు స్వాగతం పలికారు.అక్కడ నుండి కొల్లూరు మీదుగా భట్టిప్రోలు మండలం వెల్లటూరు చేరుకోగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మహిళలు,ప్రజలు అధిక సంఖ్యలో స్వాగతం పలికారు. భట్టిప్రోలు మండలం ప్రారంభం నుండి వెల్లటూరు సెంటర్లో భువనేశ్వరి రాక కోసం అధిక సంఖ్యలో మహిళలు,పార్టీ శ్రేణులు అధిక సమయం వేచి ఉన్నారు.వెల్లటూరు సెంటర్‌కు వచ్చిన భువనేశ్వరి కారు దిగి మహిళలతో సంభాషించారు. ఈ సందర్భంగా ఆమెకు హారతులతో స్వాగతం పలికి,దారి వెంట పూల జల్లులను టీడీపీ మహిళలు,నేతలు కురిపించారు.



ఈ సందర్భంగా మాజీమంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం చంద్రబాబు కుటుంబం మొత్తం కష్టపడుతున్న పరిస్థితి అన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో బాగంగా చంద్రబాబు జైల్లో ఉనప్పుడు దిగులుతో చనిపోయిన కుటుం బాలను పరామర్శించి ఆర్థికంగా దైర్యం,భరోసా ఇవ్వటానికి భువనేశ్వరి పర్యటనకు వచ్చారన్నారు. జగన్ ఓటమికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యిందని, వేల కోట్ల అవినీతి లో కూరు కుపోయి జైల్లో ఉండి వచ్చిన జగన్, చంద్రబాబుపై సాక్షాలు లేని కేసులు పెట్టీ బురద చల్లాలని చూస్తున్నారని ఆయన అన్నారు. జగన్ చేతిలో సీఐడీ వ్యవస్థ ఉంది కాబట్టి చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టారన్నారు. చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసుల్లో కనీస ప్రాథమిక సాక్షాలు కూడా లేవని కోర్టులు కూడా చెప్పిన పరిస్థితి. జగన్ పుట్టుపూర్వోత్తరాలు, ఆయన బ్రతుకును, సొంత చెల్లే రోడ్డున పడేస్తున్న పరిస్థితిని ప్రజలందరూ చూస్తున్నారన్నారు. జగన్‌ని గద్దె దించి తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.జగన్ ఓటమి తరువాత మళ్లీ జైలుకి వెళ్ళటానికి సిద్ధంగా ఉండాలని ఆనందబాబు తెలిపారు.

వెల్లటూరు లాకు సెంటర్ ఆమెకు స్వాగతం పలికిన వారిలో మాజీ ఎంపీపీలు డాక్టర్ కనకాల మధుసూదన ప్రసాద్,మైనేని మురళీ కృష్ణ, వేజెండ్ల సతీష్,వాకా శేషుబాబు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, మాజీ మండల వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు, బట్టు మల్లికార్జునరావు, రాయన ప్రసాదరావు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నమ్మక ద్రోహి చంద్రబాబు

## జగనన్న మాట ఇస్తే నెరవేరుస్తాడు

## మహిళా సాధికారిత జగనన్నతోనే సాధ్యం: బూచేపల్లి





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి జగన్ తోనే సాధ్యం అని జగనన్న మాట ఇస్తే ఆ మాటకు కట్టుబడి ఉంటారని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమంలో జడ్.పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె తనయుడు మాజీ ఎమెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వెంకాయమ్మ మాట్లాడుతూ జగనన్న తోనే మహిళా సాధికారిత సాధ్యం అన్నారు. చట్ట సభలలో మహిళలకు 50శాతం రిజర్వేషన్‌లు కల్పించింది జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని విధాలా నాశనం చేసాడని అన్నారు. రైతు ఋణ మాఫి చేస్తానని చెప్పి చేయకుండా రైతులను మోసం చేసారని అన్నారు. చంద్రబాబు మోసగాడని, అయినొక గుంట నక్క ఆయన మాటలు నమ్మవద్దని అన్నారు. మండలంలోని 1002 గ్రూపులోకు 9959 సభ్యులకు ఏడు కోట్ల రెండు లక్షలు చెక్కును అందచేశారు. సియం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# లౌకికతత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణే గాంధీజీకి నిజమైన నివాళి

## 76వ వర్ధంతిలో సిపిఎం నేతలు ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారత రాజ్యాంగాన్ని, సార్వభౌమాధికారాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి.కొండారెడ్డి,కంకణాల ఆంజనేయులు, పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటనపల్లి శ్రీనివాసులు వి. బాలకోటయ్య, సిపిఎం నాయకులు కెఎఫ్ బాబు, దామా శ్రీనివాసులు, సయ్యద్, హుస్సేన్, తంబి శ్రీనివాసులు, టి.మహేష్ పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీజీ సేవలు చిరస్మరణీయం

## వర్ధంతిలో డిఆర్వో శ్రీలత ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస వంటి మార్గాలు మనందరికీ అనుసరణీయాలని జిల్లా రెవెన్యూ అధికారి (డి.ఆర్.ఓ.) ఆర్. శ్రీలత అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక గాంధీ రోడ్డులోని గ్రామచావడి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ. మాట్లాడుతూ, గాంధీజీ అహింస ద్వారా స్వాతంత్రం సాధించారని, ఆయన చూపిన సత్యం, సత్ప్రవర్తనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా జాతి మొత్తం ఆయనకు నివాళులర్పిస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, తహశీల్దార్ మురళి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే కరణం బలరాం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చల్లారెడ్డిపాలెంలో నూతనంగా నిర్మించిన సచివాలయులు1, 2 రైతు భరోసా కేంద్రాలు, చల్లారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులలో భాగంగా 5 కోట్ల 60 లక్షలు రూపాయలతో జరిగిన నూతనంగా నిర్మించిన సీ.సీ.రోడ్లు, ఆర్‌డబ్ల్యూఎస్ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా బలరాం మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలన లో ప్రజా సమస్యలు తీరాలంటే ఎంఆర్‌ఓ, ఎంపిడిఓ ఆఫీస్ చుట్టూ చెప్పులరిగేలా తిరిగిన సందర్బలు ఉన్నాయని వైసిపి పాలన వచ్చాక గ్రామ వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజా సంబంధిత సమస్యలు నేరుగా తీర్చే సిబ్బందిని నియమించి, ప్రజా సమస్యలు ఎప్పటికేప్పుడు తెలుసుకు నేందుకు వాలింటీర్ వ్యవస్థ అందుబాటులో ఉంచడం జరిగిందని, అంతే కాకుండా రైతుల సమస్యలు, తగు పరిస్కార మార్గాలు అందించేందుకు ప్రత్తి సచివాలయం పరిధిలో రైతు భరోసా కేంద్రాలు ఉండేలా సంకల్పించడం మంచి పరిణామమని ప్రజలకు వివరిస్తూ, రైతు భరోసాలో నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు తక్కువ ధరలో అందించడంతో పాటు, పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు వ్యవసాయంలో మెలుకువలు తెలపడం, ఈకేవైసి ద్వారా పంట కొనుగోలు, నష్ట సమయంలో క్రాఫ్ ఇన్సూరెన్స్ కూడా రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు, మండల తహసీల్దార్ అశోక్ వర్ధన్, ఎంపిడిఓ నేతాజీ, మండల అగ్రికల్ అధికారి ఐ.కాశీ విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ భవనాల నిర్మాణాలను అడ్డుకుంది జగన్‌రెడ్డి ప్రభుత్వం కాదా..?

## ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నాడు తెలుగుదేశం హయాంలో బీసీ సోదరుల సంక్షేమం కోసం నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో చేపట్టిన బీసీ భవనాల నిర్మాణాలను అడ్డుకుంది జగన్ రెడ్డి ప్రభుత్వం కాదా అని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా కొమరోలు మండలం, నాగిరెడ్డి పల్లె గ్రామంలోని బీసీ సోదరులతో సమావేశమైన అశోక్ రెడ్డి మాట్లాడుతూ నాడు తెలుగుదేశం హయాంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడితే అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి బీసీ సోదరులపై దాడులు చేయటమే పనిగా పెట్టుకున్నాడని, చేతి వృత్తుల వారు ఎటువంటి ఉపాధి లేక అల్లాడిపోతుంటే జగన్ రెడ్డి ప్రభుత్వం చోద్యం చూస్తూ దద్దమ్మ పాలన చేస్తుందన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో బీసీ సోదరులకు బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ ఋణాలను అందించటం జరిగిందని, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా చేతివృత్తుల వారికీ శిక్షణను అందించి ఉపాధి కల్పించటం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ ఎంపీటీసీ బోనేని జయలక్ష్మి, నాగిరెడ్డి పల్లె బీసీ నాయకులు పందనబోయిన భూపాల్ యాదవ్, బాలరాజు, ఆవులయ్య, కొండయ్య, గోపాల్, బాలకృష్ణ, కళ్యాణ్, రాజా, శ్రీను, మహేష్, తిరుమలయ్య, రామరాజు, అనిల్, మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ హసీనా, గోపాలకృష్ణ యాదవ్, నియోజకవర్గ రైతు అధ్యక్షులు బిజ్జం తిరుమల రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ బీసీ సాధికార సమితి సభ్యులు అనప వీర శేఖర్, సీనియర్ నాయకులు బిజ్జం వెంకట రామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమల రెడ్డి, గోడి ఓబుల్ రెడ్డి, షేజ్ నభి, నాయుడు, దూదేకుల రంతూ, టీడీపీ బీసీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వైసిపి కక్షసాధింపు చర్యలు సరికాదు

## - గ్రానైట్ పరిశ్రమలలో అధికారుల దాడులపై ఏలూరి మండిపాటు

మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరులో గ్రానైట్ పరిశ్రమల్లో అధికారుల దాడులు చేయడంపై ఎమ్మెల్యే ఏలూరి మండిపడ్డారు. ఎలాంటి ఉత్తర్వులు లేకుండా ఇతర జిల్లాల అధికారులు రావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపులు సరికాదని ఉద్దేశపూర్వకంగా దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అందరికీ ఒకే న్యాయం ఉండాలని అధికారులు తీరు సరిగా లేదని హెచ్చరిక చేశారు. పై అధికారులు చెప్పారని వేధింపులకు గురి చేస్తారా అంటూ ప్రశ్నించారు. అన్ని



పరిశ్రమలపై దాడులు చేయకుండా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులపై దాడులు చేయడంలో ఆంతర్యం ఏమిటి అన్నారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నల కు అధికారులు నోరు మెదపలేదు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని, ఇలాంటి చర్యలకు ఉపక్రమిస్తే న్యాయస్థానంలో సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## గాంధీజీ అందించిన సేవలు మరువలేనివి



పామూరు, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ మరలేనివని నేటి యువత గాంధీ ఆశయ సాధనకై పాటుపడాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు అన్నారు. మహాత్మ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని నెల్లూరు రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ సమీపము వద్ద ఉన్న మాత్మ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్.గౌస్ బాషా, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్, దోలా శేషాద్రి, పువ్వాడి వెంకటేశ్వర్లు( బెంగళూరు), దయండే శివశంకర్, యారవ ప్రసాద్ రెడ్డి,పిస రంతుల్లా, కోట చిన్న వెంకటేశ్వర్లు, మన్నం రమణయ్య,పోక వినోద్, గుత్తి మహేష్, మండ్ల రమణయ్య, షేక్ కాజా రంతుల్లా, దేవరపు మాల్యాద్రి, పాలపర్తి వెంకటేశ్వర్లు, మొబినా మౌలాలి, ఆవుల రమణమ్మ, మద్దిశెట్టి రమాదేవి, పులి నాయబా, దంతుల శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

### మండల పరిషత్ కార్యాలయం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పరిషత్ కార్యాలయాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం ఎంపీపీ డి లలిత కుమారి అధ్యక్షతన జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధముగా అఖండ భారతావానికి స్వేచ్ఛ,స్వతంత్రాలు ప్రసాదించారన్నారు.జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారికి ఇవే మన ఘన నివాళులన్నారు.జడ్పిటిసి మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహం ద్వారా స్వతంత్రం సంపాదించిన ఘనత గాంధీజీ దేనని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ లలిత మల్లేశ్వర రావు, జడ్పిటిసిటి ఉదయ భాస్కరిబాలాజీ,తహసిల్దారు డి వెంకటేశ్వరరావు,ఆర్ ఐ శివరామకృష్ణ,ఏఈపిఆర్ది రామచంద్ర రావు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివరామకృష్ణ,పంచాయతీ సెక్రెటరీలు మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయల సిబ్బంది పాల్గొన్నారు.

## కనిగిరి స్వర్గధామం ప్రారంభం



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి స్వర్గధామం (హిందూ స్మశాన వాటిక) నందు 8 లక్షల రూపాయల వ్యయం తో నిర్మించిన దహన వాటికను మంగళవారం అభివృద్ధి కమిటీ కార్యవర్గం ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు సంఘ సేవకులు, పట్టణంలోని అనేక ధార్మిక సంస్థలకు సహకారాన్ని అందించి స్వర్గస్థులైన డాక్టర్ చొప్పరపు గురుబ్రహ్మం దహన సంస్కారాలను మొదటిగా నిర్వహించారు. కనిగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫ్పార్ ప్రారంభించి పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్వర్గధామం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శిరుప గోవర్ధన రెడ్డి, ట్రెజరర్ తాళ్లూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాసులు రెడ్డి, కన్వీనర్ సోమిశెట్టి శ్రీనివాసులు, పట్టణంలోని ప్రముఖ వైద్యులు, న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వర్గీయ డాక్టర్ సిహెచ్ గురు బ్రహ్మంకి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ ప్రజలందరూ స్వర్గధామం అభివృద్ధికి ఆర్థికంగా సహకరించి త్వరితగతిన అన్ని వసతులను ఏర్పాటు చేయుటకు సహకరించవలసినదిగా కమిటీ వారు కోరారు.

# సెబ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన బాపట్ల జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: నాటుసారా, అక్రమ మద్యం కట్టడికి అనుమానిత ప్రాంతాలలో నిరంతర దాడులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సెబ్ అధికారులను ఆదేశించారు. జనవరి 30న జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలు నందు సెబ్ అధికారులతో నాటు సారా, అక్రమ మద్యం, అక్రమ ఇసుక, ఇతర అంశాల పై ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలంటే ముందు అక్రమ మద్యం, నాటుసారాను కట్టడి చేయాలన్నారు. జిల్లాలో నగరం, బాపట్ల, చీరాల సెబ్ స్టేషన్ల పరిధిలోని కొన్ని ప్రాంతాలలో నాటుసారా అక్రమ తయారీ జరిగే అవకాశం ఉందన్నారు. ఆ ప్రాంతాలలో వరుస దాడులు నిర్వహించి కట్టడి చేయాలన్నారు. సివిల్ పోలీసులతో సమాచారం పంచు కుంటూ కార్డన్ సెర్చ్‌లు నిర్వహించాలన్నారు. రైల్వే, రోడ్డు మార్గాల ద్వారా ఇతర రాష్ట్రాల మద్యం జిల్లా లోకి వచ్చే అవకాశం ఉన్నందున వాహన తనిఖీలు నిరంతరం నిర్వహించాలన్నారు. చిన్న మొత్తంలో అక్రమమద్యం పట్టుబడిన పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా విచారిస్తే ఎక్కువ మొత్తంలో అక్రమమద్యం పట్టుబడే అవకాశం ఉంటుందన్నారు. ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేసి వాహనాలను సీజ్ చేయాలన్నారు. కేసుల విచారణ వేగవంతంగా నిర్వహించాలని, ముద్దాయిలను అరెస్ట్ చేసి, కోర్టులో ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలన్నారు. పాత నేరస్థుల కార్యకలాపాలపై నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.నిబద్ధతతో విధులు నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన, అక్రమాలకు పాల్పడిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సెబ్ అధి ,కారులను హెచ్చరించారు. ఈ సమావే ంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, సెబ్ ఏఈఎస్ జి.నరసింహారావు, జిల్లాలోని సెబ్ సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# జమ్ములపాలెంలో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో మంగళవారం రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ పోటీలను బెజవాడ హరిబాబు, రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి సురేందర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బెజవాడ హరిబాబు మాట్లాడుతూ జమ్ములపాలెం లాంటి చిన్న గ్రామంలో రాష్ట్రస్థాయి పోటీలు జరగటం చాలా సంతోషం అన్నారు. ఈ పోటీలకు 13 రాష్ట్రాల నుండి 250 మంది క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో జరిగే క్రీడలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హరిబాబు తెలిపారు. రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జమ్ములపాలెం చిన్న గ్రామం అయినప్పటికీ రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడలలో పథకాలు సాధించిన ఘనత ఉంది కాబట్టి జమ్ములపాలెం లో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాసులుకి, పిడి అశోక్ బాబుకు, ప్రకాశం జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి సురేష్‌కు ధన్యవాదములు తెలిపారు. అనంతరం పిడి తుల్లిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ జమ్ములపాలెంలో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు నిర్వహించుటకు సహకరించిన రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి సురేందర్ రెడ్డికి, సురేష్‌కు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- మరో వ్యక్తికి తీవ్ర గాయాలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చాగొల్లు16వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళ వారం చోటుచేసుకుంది. ఉలవపాడుకు చెందిన సన్నేబోయిన వీర రాఘవులు మరో వ్యక్తి ఉలవపాడు నుంచి వీరేపల్లికి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ లగ్జరీ బస్సు ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. వీర రాఘవులు 61 మృతి చెందగా బైక్ నడుపుతున్న సాలే సుబ్రహ్మణ్యంకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుని ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ తరలించారు. స్థానిక ఎస్ఐ ఏ.బాజి రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చంద్రబాబును రాజకీయంగా దెబ్బ తీయాలని చూశారు-భువనేశ్వరి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేసి ఆయనను రాజకీయంగా దెబ్బ తీయాలని ఈ ప్రభుత్వం చూసిందని భువనేశ్వరి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక చెరుకుపల్లి గ్రామానికి చెందిన కోట వెంకటేశ్వరావు మృతి చెందారు. మంగళవారం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి వెంకటేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మూడు లక్షల రూపాయల చెక్కును రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం తథ్యం అన్నారు. ఆమెను చూసినందుకు వచ్చిన మహిళలతో కరచాలన%శీ% చేసి వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగశన నరేంద్ర వర్మ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాజీ ఎమ్మెల్సీ నన్నపనేని రాజకుమారి మల్లాది రామకృష్ణ పి. కుమారస్వామి దివి రాంబాబు ఎం ఆర్ కే మూర్తి ఉప్పాల సాంబశివరావు తాత ఏడుకొండలు కేసన రామకృష్ణ నాగుల పున్నారావు నాగుల నరేంద్ర పిట్టు శ్రీనివాసరెడ్డి మండవ తాతాజీ దివి శ్రీనివాసరావు పటాన్ మున్నా కందుల వెంకటేశ్వరావు తాత సీతయ్య బట్టు సుధాకర్ వీరంకి వెంకట శివ సాంటి కోటయ్య చుక్క కోటయ్య ఈ.దుర్గాప్రసాద్ ఏమి నేని కోటయ్య కాటూరు నాగేశ్వరావు గొగినేని వసుధ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు కుమారస్వామి పుట్టినరోజు వేడుకలు



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: రేపల్లె నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పు షాడపు కుమారస్వామి జన్మదిన వేడుకలు అనగాని యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల నడుమ కేక్ కట్ చేసి మిఠాయిల పంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేసన రామకృష్ణ తాత ఏడుకొండలు నాగుల పున్నారావు మండవ తాతాజీ నాగుల నరేంద్ర పేరం శంకర్ వీరంకి వెంకట శివ సాంటి కోటయ్య తాత సీతయ్య కాటూరి నాగేశ్వర్రావు కాటూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన వేగేశన నరేంద్ర వర్మ రాజు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా, రేపల్లె నియోజకవర్గం, చెరుకుపల్లి మండలం దగ్గర నిజం గెలవాలి కార్యక్రమములో భాగంగా నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వేగేశన నరేంద్ర వర్మ.అనంతరం బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.



## దివ్యాంగ విద్యార్థికి ట్యాబ్ అందచేత



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద పట్టపాలెం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పుల్ల చందు అనే దివ్యాంగ విద్యార్థికి సాహితీ విద్యా విభాగం సమగ్ర శిక్ష నెల్లూరు వారు డిజిటల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా సులభతరంగా విద్యార్థులు అర్థం చేసుకునేలా వివిధ పాఠ్యాంశాలను నిక్షిప్తం చేసిన సామ్సంగ్ ట్యాబ్ ను మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, అహ్మద్ బాషా, రవీంద్రనాథ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భువనేశ్వరి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి నేతలు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియో జకవర్గంలో బుధ వారం జరుగబోయే నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర పర్యటన ఏర్పాట్ల ను టిడిపి నేతలు పరిశీ లించారు. తాళ్లూరు మం డలం తూర్పు గంగవరం గుంటి గంగమ్మ వద్ద గల తేజా వృద్ధాశ్రమం, ముండ్లమూరు మండలం సింగన్నపాలెం,దర్శి నగర పంచాయతీలోని 5వ వార్డులో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాట్లు ను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు, ముండ్లమూరు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, కూరపాటి శ్రీను, చిట్టె వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ స్టీవెన్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు శాగం కొండారెడ్డి, మానం రమేష్, వల్లభనేని సుబ్బయ్య, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ బడే, తెలుగు యువత కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు చందలూరు విద్యార్థి ఎంపిక

దర్శి, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలకు చందలూరు హైస్కూల్ విద్యార్థి ఎస్.పవన్ కుమార్ ఎంపిక అయినట్లు హెచ్.యం జి.గురు ప్రసాద్, పీడీ సోము అంజిరెడ్డి తెలిపారు. వచ్చే నెల 6నుండి 9వరకు ఢిల్లీలో జరిగే పోటీలలో పవన్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా ఆ పాఠశాల కు చెందిన ఆనంద్ జయ్ కుమార్, ఎస్.పవన్ కుమార్,



బ్రెట్లి,ప్రేమ్ కుమార్, ఎ.వి.ఎస్ ప్రసాద్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై అనంతపురం జిల్లా బత్తినపల్లిలో జరిగిన పోటీలలో అత్యంత ప్రతిభ కనపరచారని అన్నారు. క్రీడాకారులను హెచ్‌యం గురు ప్రసాద్, పీడీ సోము అంజిరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్, గ్రామస్తులు అభినందించారు.

# 10 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

### - యంపిడిఓ ఆఫీసు వద్ద క్లాప్ మిత్రలు ధర్నా

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాలలో పారిశుధ్య కార్మికులుగా పనులు చేస్తున్న క్లాప్ మిత్ర, గ్రీన్ అంబాజిడర్స్‌కి 10 నెలలకు పైగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఇప్పుడు వచ్చిన పంచాయితీ నిధుల నుంచి 2023 డిసెంబర్ వరకు వేతనాలు ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు దర్శి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు



డిమాండ్ చేశారు. యంపిడిఓ ఆఫీసు వద్ద యూనియన్ అధ్యక్షులు ఆలూరి ఇస్మాయిల్, చవలం గంగయ్య మాట్లాడుతూ కార్మికులైన మాకు ప్రభుత్వం 10 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో పస్తులతో జీవిస్తున్నామని, అప్పులు కూడా పుట్టడం లేదని, మాకు ఇచ్చే నెలకు 6 వేలు కూడా ఇవ్వక పోవడం అన్యాయమని అవేదన వ్యక్తం చేశారు. రంగారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ నిధుల ద్వారా పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వాలని చెబుతుందని సర్పంచ్‌లు, కార్యదర్శులు కార్మికుల చేత పనులు చేయిస్తూ, వేతనాలు మాత్రం ఇవ్వకుండా బిల్లులు డ్రా చేస్తున్నారని ఇప్పటికైన మండల అధికారులైన యంపిడిఓ, ఈ.ఓ.ఆర్.డి స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలు పూర్తిగా చెల్లించాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**అధికారులు హామీ...**

ధర్నా అనంతరం యంపిడిఓ, ఈ.ఓ.ఆర్.డికు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వగా 2023 డిసెంబర్ వరకు పెండింగ్‌లో లేకుండా వేతనాలు ఇస్తామని , గ్రామ కార్యదర్శులకు ఏ రకమైన బిల్లులు పెట్టవద్దని కార్మికులకు వేతనాలు ఇచ్చిన తరువాతే చేయాలని ఆదేశాలు ఇచ్చామని, మీకు వేతనాలు 15 రోజులలో పూర్తిగా చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాని విరమించారు. ఈ ఆందోళనలో సిఐటియు నాయకులు ఈమని నాగేశ్వరరావు ,చిమలదిన్నె బాలయ్య, తిరపతమ్మ, వెంకటస్వామి, ప్రసాద్ ,విశాక్, కోటా బాబురావు , మంగమ్మ, మంచాల కోటయ్య, గుంటు బాల గురవయ్య, ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన, టిడిపి గెలుపు లక్ష్యంగా కృషిచేయాలి

### - జనసేన ఇంచార్జి వరికూటి నాగరాజు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జనసేన తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టే విధంగా జనసైనికులు కష్టపడి పనిచేయాలని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు అన్నారు. సోమవారం రాత్రి మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని జనసేన కార్యాలయంలో నాయకులు జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మండలంలో అన్నిగ్రామాలలో జనసైనికులు తిరిగి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ఆరాచాకలు అవినీతి దోపిడీ కక్షసాధింపు కుట్రలు ప్రజావ్యతిరేక విధానాలు వివరించి రాష్ట్రంలో అభివృద్ధి ప్రజాసంక్షేమం సమస్యల పరిష్కారానికి జనసేన టిడిపి



ఉమ్మడి ప్రభుత్వ ఆవశ్యకతను వివరించి మండలంలో జనసేనను బలోపేతం చేయాలని జనసేన టిడిపి నాయకులు సమన్వయంతో పనిచేసి భారీమెజారిటీ సాధించి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని తెలిపి మండలంలో పార్టీఅభివృద్ధి గురించి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వరికూటి నాగరాజు, కొంకాల రామ్మోహన్, రామిశెట్టి సునీల్ కుమార్, లాయర్ అనిల్, వి.సుబ్బారాయుడు, పోర్లరాంబాబు యస్.వెంకటరావు, రాజా, యస్.సురేష్, తోటబాబు, సాయి, వెంకటరావు, శ్రీను, నారాయణ, ప్రసాద్, సుబ్బారావు, వి.శ్రీను, వరాలు, శివ, రాము, తిరపతయ్య, అఖి, కళ్యాణ్ బాబు, గురుశంకర్, మధు, రవీంద్ర, జనసైనికులు పాల్గొన్నారు.

## మండలంలో వైసిపి కార్యాలయం ప్రారంభించిన హనిమిరెడ్డి

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందు సంతమాగులూరు మండల వైయస్సార్సీపి పార్టీ కార్యాల భవనాన్ని అద్దంకి వైసిపి ఇన్చార్జ్ పాలెం హనిమిరెడ్డి మంగళవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి చేతిలో ఉందని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ఘనత వైసీపీకి చెందు తుందని ఆయన అన్నారు సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి చేసే ఘనత



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సాధ్యమని రానున్న రోజుల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ చింత రామారావు మండల వైసిపి సీనియర్ నాయకులు ఒరుగంటి కోటిరెడ్డి జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు తేల్రపోలు వెంకటరావు బొల్లినేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కమల కాన్సెప్ట్ స్కూల్‌లో గాంధీ వర్ధంతి వేడుకలు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాటశాల ప్రధానోపాధ్యాయులు యం. పి.పుల్లయ్య గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్ముడు చేసిన త్యాగాలను, గుర్తు చేశారు. అదేవిధంగా గాంధీజి అవలంబించిన అహింస, సత్యం, ధర్మం, సర్వమత సమ్మేళనం మొదలయిన అలవాట్లను విద్యార్థులు చిన్న నాటి నుండే



అలవర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో చిన్నారులు గాంధీజీ జీవిత చరిత్ర విశేషాలను గూర్చి వివరించడం, గాంధీజీ వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాటశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని మహాత్మునికి ఘనమైన నివాళులర్పించారు.

# వాలీబాల్ విజేత పొదిలి టీం



పొదిలి,మేజర్‌న్యూస్ : ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో బాగంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో పొదిలి టీం విజేతగా నిలిచింది. మార్కాపురంలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో టీం కెప్టెన్, సభ్యులకు మార్కాపురం ఎమ్మెల్యే కేపి నాగార్జునరెడ్డి చేతుల మీదుగా రూ. 35వేల నగదు బహుమతి అందచేశారు. టీంను ప్రత్యేకంగా అభినందించారు. మొదటి బహుమతి అందుకున్న వాలీబాల్ టీం సభ్యులను పలువురు అభినందించారు.

## గాడ్సేలను నిలేయటమే గాంధీకి నిజమైన నివాళి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ప్రజాసంఘాల నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ



కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ గాంధీ చనిపోయిన రోజు కాదు అని చంపబడ్డ రోజు అన్నారు. అనేక పాయలు, ప్రవాహాలూ, ఉద్యమాలూ పోరాటాలూవిడివిడిగానూ, ఉమ్మడిగానూ ఉధృతంగా సాగి సాగి మన స్వాతంత్ర్యోద్యమం విశ్వరూపం దాల్చటానికి దోహదపడ్డా యన్నారు. మొత్తంగా ఈ ఉద్యమానికి సారథిగా గాంధీ పేరు గాంచారు. హిందూ - ముస్లిం ఐక్యత కోసం, అణగారిన తరగతుల అభ్యున్నతి కోసం గాంధీజీ ఎన్నో మాటలు చెప్పాడు ఆచరణలోనూ చూపాడన్నారు. రాబోయే తరాలు నమ్మలేవు కూడా అని ప్రసిద్ధ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ చేత కొనియాడబడిన మహాత్మా గాంధీని, అహింసావాదిని అణువణువునా అసహనం, మత దురహంకారం ఆవహించిన గాడ్సే కిరాతకంగా హత్య చేశాడన్నారు. దానిని నివారించటమే మహాత్మా గాంధీకి మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో బోడపాటి హనుమంతరావు, సత్యం, నన్నం రామాంజనేయులు, కూడలి పిచ్చయ్య పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో గాంధీజీకి నివాళి



పొదిలి,మేజర్‌న్యూస్ : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతిని పురస్కరిం చుకుని శ్రీ వాసవి కళ్యాణ్ సదన్ వద్ద మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ముప్పాల పార్థసారథి, అధ్యక్షులు కల్లం సుబ్బారెడ్డి, డైరెక్టర్లు గునుపూడి చెంచు సుబ్బారావు, గుర్రపుసాల శ్రీనివాసులు, యక్కల శేషగిరిరావు, యల్లమందారెడ్డి, మేడా నరసింహారావు, బండి అశోక్, బాజీ కరీముల్లా, మరియు సభ్యులు భవానీ శ్రీను, సామి రాజా, సోమిశెట్టి శ్రీను, అమ్మవారిశాల శ్రీను, ఒలేటి సుబ్రమణ్యం, ఓబులశెట్టి వెలుగొండయ్య, వై.నగేష్, దేను ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాపూజీ వర్ధంతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు పట్టణములో ఉన్న గాంధీ బొమ్మ సెంటర్‌లో ఉన్న బాపూజీ మహాత్మా గాంధీ విగ్రహానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళి తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జేవి నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, పట్టణ బీజేపీ బీజేవైఎం అధ్యక్షులు ఆలపాటి సాయి చరణ్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎం.వి. రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మునగ నూరి రామకృష్ణ,ని యోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, నియోజక వర్గ ప్రచార కన్వీనర్ ఆర్.కాసులు, పట్టణ బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎస్.కె.ఖాదర్ వలీ, పట్టణ బీజేపీ మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు ఎస్.కె.నజీర్, పట్టణ బీజేపీ ఓబిసి మోర్చా అధ్యక్షులు రమణ పాల్గొనడం జరిగింది.

## నేడు మండలంలో నారా భువనేశ్వరి పర్యటన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీలో జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగాభవాని ఆలయ క్షేత్రం వద్ద ఉన్న తేజ వృద్ధాశ్రమంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొంటారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ రావాలని మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి తెలిపారు.

# మహాత్మా గాంధీకి ఘన నివాళులు

అద్దంకి, మేజర్‌న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కూరపాటి రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూల మాలలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన త్యాగాలను పలువురు ఈ సందర్భంగా కొని యాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేసు పద్మేష్, 13వ వార్డు కౌన్సిలర్ కొణిజేటి విజయలక్ష్మి మాధవరావు, వైకాపా పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని



రాధాకృష్ణమూర్తి, వైకాపా 12వ వార్డ్ ఇంచార్జ్ ఉడత్తు సురేష్, స్థానిక ఆర్యవైశ్య పెద్దలు కనుమర్లపూడి శ్రీనివాసరావు, మామిడి వెంకటేశ్వర్లు, నల్లమల్లి సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, మిరియాల శ్రీనివాసరావు, అత్తులూరి శ్రీనివాసరావు, గుంజ కోటేశ్వరరావు, జబ్బార్, వైకుంఠ రవితేజ, గోశాల దుర్గా ప్రసన్న (బన్ను), మిత్తింటి సాయినాథ్, చామర్తి కుమార్, తదితరులు ఉన్నారు.

## నేడు టంగుటూరుకు నారా భువనేశ్వరి రాక

టంగుటూరు, మేజర్‌న్యూస్: నేడు టంగుటూరుకు టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా టంగుటూరుకు వస్తున్నట్లు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కామని విజయ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యంలో జైలుకెళ్లిన సందర్భంగా టంగుటూరుకు చెందిన దుగ్గినేని అరుణ్ తీవ్ర ఆందోళనకు లోనై గుండెపోటుతో మరణించగా అరుణ్ కుటుంబాన్ని పరామర్శించుటకు నారా భువనేశ్వరి వస్తున్నట్లు విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కొండెపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పాల్గొనున్నట్లు అని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# జిల్లాస్థాయి పోటీలకు కదిరిబాబురావు కళాశాల విద్యార్థులు ఎంపిక

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఇటీవల ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలలో నియోజకవర్గస్థాయిలో విశేషప్రతిభ కనబరచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల కనిగిరి నియోజకవర్గస్థాయిలో జరిగిన పోటీలలో మహిళల షటిల్ బ్యాడ్మింటన్ క్రీడలలో కళాశాలకు చెందిన కె.కృప, ఎ.వెన్నెల అను విద్యార్థులు రాణించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం కనిగిరిలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ విజేతలకు బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించారు.



నియోజకవర్గస్థాయిలో రాణించి కళాశాలకు గుర్తింపు తీసుకువచ్చిన విద్యార్థులు కె.కృప, ఎ.వెన్నెలను విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు, చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్థసారథి, డీన్ డాక్టర్ యన్.త్రిమూర్తులు, డాక్టర్ పి.వీరన్నగౌడ్, సిబ్బంది అభినందించారు.

## చీమకుర్తి ఎస్.హెచ్.ఓ.గా దుర్గాప్రసాదు నియామకం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పోలీస్ స్టేషన్‌కు ఎస్.హెచ్.ఓ.గా ఓ.దుర్గా ప్రసాదును ప్రభుత్వం నియమించింది. ఇప్పటి వరకు చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఎస్.హెచ్.ఓ.గా సబ్ ఇన్స్పెక్టర్లు స్థాయి అధికారి పనిచేస్తుండేవారు. అయితే ప్రభుత్వం ఇటీవల చీమకుర్తి పోలీస్ స్టేషన్‌ను, గిద్దలూరు పోలీస్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో గుంటూరు రేంజ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉత్తర్వుల మేరకు చీమకుర్తి పోలీస్ ఇన్స్పెక్టరుగా ఓ.దుర్గాప్రసాదును నియమించింది. ఈయన ఎస్.బి.శాఖలో పోలీస్ ఇన్స్పెక్టరుగా ప్రస్తుతం పనిచేస్తున్నారు. షుమారు ఒకటి, రెండు రోజులలో చీమకుర్తి ఎస్.హెచ్.ఓ.,ఓ.దుర్గాప్రసాదు బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

## మతసామరస్యాన్ని కాపాడటమే గాంధీజీకి ఘన నివాళి



దర్శి, మేజర్‌న్యూస్: మహాత్మ గాంధీజీ 76వ వర్ధంతి సందర్భంగా యంపిడిఓ ఆఫీసు వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి సిపియం కార్యదర్శి తాండవ రంగారావు సిఐటియు, డి.వై.ఎఫ్.ఐ రైతు నాయకులు కె.వి.పిచ్చయ్య, నాగేశ్వరరావు, ఆదినారాయణ, జోసఫ్, ఆనందరావు, శ్రీనివాస రావు, తిమోతి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ గాంధీజీని మత ఉన్మాది ఆర్.ఎస్.ఎస్‌కి చెందిన గాడ్సే తుపాకీతో కాల్చి చంపడం జరిగిందని, ఆ మతోన్మాద వారసులే నేడు దేశాన్ని పరిపాలించడం జరుగుతుందని తెలిపారు. మతసామరస్యాన్ని కాపాడాలని, హిందూ, ముస్లింలు కలసి, మెలసి జీవించాలని, అంటరానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి దేశాన్ని మొత్తాన్ని ఏక తాటిపై తెచ్చి స్వాతంత్యం సాధించారని, అటువంటి దేశాన్ని నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్ సంఘాలు తూట్లు పొడవడం, మత ఘర్షణలు సృష్టించడం జరిగుతుందని గాంధీ కలలుకన్న స్వాతంత్యం, లౌకిక రాజ్యాంగానికి, మత విలువలకు ప్రమాదం వచ్చిందని, ప్రజలందరూ ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి గాంధిజి ఆశాయాలకు అంకితం కావాలని కోరారు.

## అంబరాన్నంటిన ఫ్యామిలీ ఫెస్ట్ సంబరాలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: స్థానిక మంగమూరు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ భారతి మాట్లాడుతూ తల్లిదండ్రుల గొప్పతనం గురించి వారిని గౌరవించడం గురించి తెలియచేశారు. విద్యా ర్థులు తల్లిదండ్రుల కాళ్లు కడిగి పాదపూ చేశారు. తల్లిదండ్రులు పూలు, అక్షింతలు వేసి వారి పిల్లలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ చైతన్య స్కూల్ మేనేజ్‌మెంట్‌కు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనీల్, సమన్వయకర్త శ్రీనివాసరావు, డీన్ శేషయ్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం 31వ తేది బుధవారం 11 గంటలకు చైర్‌పర్సన్ జి.రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలియజేశారు. కావున సమావేశానికి వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షను సభ్యులు హాజరుకావాల్సిందిగా కమిషనర్ కోరారు.

## ప్రగతి మోడల్ స్కూల్‌లో 'గాంధీ' కి ఘననివాళులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి కొత్తపేటబజారులోని ప్రగతి మోడల్ స్కూల్‌లో మంగళవారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎం.సుప్రజ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో గాంధీ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించటం జరిగింది. విద్యార్థులకు గాంధీ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డి పాలెంలో అక్రమ మద్యం పట్టివేత

సంతమాగులూరు, మేజర్ న్యూస్ :మండలంలోని రామిరెడ్డి వారి పాలెం గ్రామంలో248 కోటర్ బాటిల్ అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై శివకుమార్ తెలిపారు కేసు ఎఫ్ఐఆర్ చేసి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై శివ కుమార్ తెలిపారు రానున్న ఎన్నికలు దృష్ట్యా అక్రమ మద్యంపై ఉక్కు పాదం మోపుతామని ఆయన తెలిపారు.

## పుట్టిన రోజున బియ్యం బస్తాలు అందజేత

చీరాల, మేజర్‌న్యూస్: వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అయిన గ్రంధి నరసింహారావు మరియు మాదల చిన సుబ్బారావుల ఆర్థిక సాయంతో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బియ్యం బస్తాలను అందజేశారు. స్థానిక ఎన్ఆర్



అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం గ్రంధి నరసింహారావు, మాదాల చిన సుబ్బారావుల ఆర్థిక సాయంతో సమకూర్చిన బియ్యం బస్తాలను ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో చైతన్య మనో వికాస పునరావాస కేంద్రానికి ఒక బియ్యం బస్తా, రామస్థంభంకు ఒక బియ్యం బస్తాను అందచేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రతనిధులు గ్రంధి నరసింహారావు, మాదాల చిన సుబ్బారావులను అభినందించారు. అనంతరం నేషనల్ బాల్ షూటింగ్ పోటీలకు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఐ బాబురావుకి వాకర్స్ అసోసియేషన్ తరపునా రూ. 5వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ల గురు ప్రసాద్, అమరా వీరాంజనేయులు, చేబ్రోలో బాజీ, కేవీ సుబ్బారావు, గుర్రం బద్రీనాథ్, చింతా రమేష్, పూర్ణచంద్రరావు, శీరాం రమేష్, సుభాషిణి, జీవై ప్రసాద్, తదితర ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు శింగన్నపాలెంకు భువనేశ్వరి రాక

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి బుధవారం శింగన్న పాలెం రానున్నారని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను తెలిపారు. వైసిపి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి జైలులో పెట్టిన సమయం లో ఆయన అభిమానులు, టిడిపి కార్యకర్తలు ఆ అక్రమ అరెస్ట్ ను చూసి తట్టుకోలేక మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులు ను ఓదార్చి ఆర్థిక సహాయం చేస్తారని తెలిపారు. అందులో భాగంగా నిజం గెలవాలి యాత్ర ను చేపట్టి శింగన్న పాలెంలో మృతి చెందిన బత్తిన హనుమంత రావు కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. మండలం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంకు హాజరు కావాలని కూరపాటి శ్రీను కోరారు.

## సిపిఎం కార్యాలయంలో గాంధీజీ వర్ధంతి వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మాగాంధీ 75వ వర్ధంతి వేడుకలను మంగళవారం స్థానిక మండల సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీషుదొరల పరిపాలన నుంచి దేశప్రజలకు విముక్తి కలిగించాలని అహింస




ఉప్పుసత్యాగ్రహం లక్ష్యంగా చేసుకుని జైలుశిక్షలు అనుభవించి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించి దేశాన్ని ప్రజాస్వామ్య దేశంగా ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యం కలిగి ఉండేలా కృషిచేసిన మహనీయులు మహాత్మాగాంధీ అని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని యువత పయనించాలని సమాజాభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఉసా వెంకటేశ్వర్లు, యస్.తిరుపతిరెడ్డి, ఐద్వా జిల్లాకార్యదర్శి వి.రాజ్యలక్ష్మి, జి.లక్ష్మయ్య, చిట్టా బాలనారాయణ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధీజీకి సిపియం ఘన నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: సిపిఎం మార్కాపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక గాంధీ పార్క్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య మాట్లాడుతూ గాంధీజీ దేశంలో మతసామరస్యం కోసం పాటుపడ్డాడని, ఇది సహించలేని మతోన్మాధ సంస్థ



అయినా ఆర్ఎస్ఎస్ కార్యకర్త గాడ్సే గాంధీజీని హత్యా చేశారు అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న బిజెపి కూడా అదే బాటలో నడుస్తూ అన్న దమ్ముల వలే కలిసిమెలిసి ఉన్న భారతదేశ ప్రజల్లో మత ఉన్మాదాన్ని ఉసి గొలుపుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన వ్యవస్థలన్నిటిని కలుషితం చేస్తూ వ్యవస్థలన్నింటిలో మత చాందస భావాలను రుద్దుతున్నారని అన్నారు. గాంధీ ఆశయాల కోసం పని చేయాలంటే ఆయన నమ్మిన మతసామరస్యాన్ని కాపాడాలని భారతదేశం రాజ్యాంగాన్ని, కాపాడుకోవాలని, మతసామరస్యాన్ని, లౌకిక వాధాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటమే గాంధీజీకి మనం ఇచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డీకేఎం రఫీ, పి.రూబెన్, జే.రాజు, ఎస్కే నన్నేసా, శేషి రెడ్డి, జాకీర్, వీరనారాయణ, లోకేష్, విజయ్, ఏపీడబ్ల్యూజే నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఎన్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

దొనకొండ, మేజర్‌న్యూస్: రైల్వే నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దొనకొండ రైల్వే స్టేషన్ ఆర్పిఎఫ్ ఏఎస్ఐ క్రాంతి కుమార్ చెప్పారు రైళ్లు వెళ్ళేటప్పుడు వాటి పైన రాళ్లు వేయడం ట్రాక్ పైన పశువులు మేపడం చేయరాదని అలా చేస్తే రైలు కింద పడే అవకాశం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల సందర్భంగా రైళ్లలో అనుమతులు లేకుండా మద్యం నగదు



తీసుకువస్తే చర్యలు తీసుకోవాలని గుంటూరు రైల్వే ఆర్పిఎఫ్ సెక్యూరిటీ కమిషనర్ సత్యహార ప్రసాద్ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. ప్రతిరోజు సిబ్బందితో రైళ్లలో తనిఖీ చేస్తున్నామని మద్యం నగదు బంగారం మొదలైనవి తీసుకరాకూడదని హెచ్చరించారు. రైళ్లలో అనుమానితులు కనిపిస్తే వెంటనే 139 టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేయాలని చెప్పారు. స్థానిక రైల్వే స్టేషన్లో మంగళవారం ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రయాణికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్ సిబ్బంది శ్రీనివాస్, కోటిరెడ్డి పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్, ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్ మరియు వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాసవి క్లబ్ లెజెండ్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు సహకారంతో కందుకూరు ఊరి బయట ఉన్న పేద పిల్లలకు నూతన వస్త్రములు బహుకరించారు. ఈ సందర్భంగా ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు, సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ట్రెజరరీ పేరూరి లలిత,ఆర్.సి. గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు మరియు గుర్రం అల్లూరయ్య ,కోట వెంకట నరసింహం తదితరులు పాల్గొన్నారు.

**ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో....**

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి శివ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్యులందరూ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, ప్రధాన కార్యదర్శి కోట నరసింహం, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ మోదడుగు వెంకటేశ్వర్లు,ఆర్యవైశ్య నాయకులు మోదడుగు నరసింహం,తుమ్మపూడి సుబ్బయ్య,కీర్తి సెల్ శ్రీను, యాదాల శ్రీనివాసులు, కొత్తూరు సుధాకర్ రావు, సెల్ వరల్డ్ రవి,రవ్వా శ్రీను,ఇన్నమూరి శ్రీను, గుర్రం అల్లూరయ్య, తాళ్లూరి వెంకన్న, మురారిశెట్టి సుధీర్, మురారి శెట్టి బాలాజీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకా డిగ్రీ కాలేజీలో సెకండ్ ఇయర్ ఎన్‌సిసి వీడ్కోలు సభ

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వివేకా డిగ్రీ కాలేజీలో సెకండ్ ఇయర్ ఎన్‌సిసి క్యాడేట్స్ వీడ్కోలు సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ భాస్కర్



రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రములో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్‌సిసి ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు ప్రతి ఎన్‌సిసి క్యాడెట్ బి,సి సర్టిఫికేట్ తో అనేక ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. డైరెక్టర్ బాల భాస్కర రావు, నరేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన శారీరక, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఎన్‌సిసి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బురి వెంకటేశ్వర్లు, కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై డ్రైవర్లకు అవగాహన

కందుకూరు, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా వివిధ విద్యాసంస్థల బస్సు డ్రైవర్ల కు,హెల్పర్స్ కు రహదారి భద్రత మీద అవగాహనా సదస్సును నక్షత్ర జూనియర్ కళాశాలనందు నిర్వహించారు. ఈ కార్యక్రమములో కందుకూరు మోటారు వాహనముల




తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ స్కూల్ బస్సు డ్రైవర్స్ ను ఉద్దేశించి రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని స్కూల్ బస్సులు సంబంధించిన సరిఅయిన ధ్రువపత్రాలతో పాటు స్కూల్ బస్సు నడుపు డ్రైవర్స్ డ్రైవింగ్ లైసెన్స్ అందుబాటులో ఉంచుకోవాలని స్కూల్ బస్సు లలో అధిక సంఖ్యలో విద్యార్థులను తీసుకు వెళ్లరాదని తెలియచేసారు. అదేవిధంగా స్కూల్ బస్సులో అటెండెంట్ ఉండి తాను విద్యార్థులు బస్సు ఎక్కునపుడు, దిగినప్పుడు జాగ్రత్త గా చూసుకున్న తరువాతనే బస్సు ముందుకు వెళ్లేలా చూసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమములో కళాశాల యాజమాన్య డైరెక్టర్ పోకా శ్రీనివాసులు , కళాశాల ప్రిన్సిపాల్ ఒంగోలు జార్జ్ మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నారా భువనేశ్వరి పర్యటన

కందుకూరు, మేజర్‌న్యూస్: నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొనేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి31,1 తేదిల్లో కందుకూరు నియోజవర్గంలో పర్యటించనున్నారు. 31వ తేదిన సాయంత్రం 4.30 గంటలకు ఉలవపాడు మండలం కరేడు ర్యాంపు వద్ద భువనేశ్వరికి స్వాగతం పలికే కార్యక్రమం.5 గంటలకు కరేడు పంచాయతీలోని టెంకాయచెట్లపాలెం గ్రామంలో వాయిల సుందరరావు కుటుంబానికి పరామర్శించనున్నారు. 6 గంటలకు ఆత్మకూరు ఎస్సీ కాలనీలో ఎండ్లూరి చిన్న కోటయ్య కుటుంబానికి పరామర్శిస్తారు. రాత్రికి కందుకూరు లోని అలా వారి కళ్యాణ మండపంలో బసచేయనున్నారు. ఫిబ్రవరి 1వ తేదిన 9.30 గంటలకు గుడ్లూరు గ్రామంలోని కర్పూరపు సుబ్రహ్మణ్యం, పువ్వాడి చినవెంకయ్య కుటుంబాలను పరామర్శిస్తారు. 10.30 గంటలకు గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో దగ్గుబాటి వెంకటేశ్వర్లు కుటుంబానికి పరామర్శించి అనంతరం కొండాపురం మండలంలో పర్యటనకు వెళ్లనున్నారు.

## అంబేద్కర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ఉలవపాడులోని అంబేద్కర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా దాసరి ఆదిత్య రామన్ కుమార్, కార్యదర్శి తాళ్లూరి సునీల్, కోశాధికారి దాసరి రాహుల్,ఉపాధ్య క్షులు దాసరి.ప్రవీణ్ కుమార్ జాయింట్ సెక్రటరీ దారా కళ్యాణ్, సాంస్కృతిక విభాగ కార్యదర్శి దాసరి వసంత కుమార్, కార్యవర్గ సభ్యులు కె.నితిన్, బొడ్డు శంకర్, అల్లరి సందీప్, వై.వరుణ్, యస్.విష్ణు ఎన్ను కోవడం జరిగింది. ఎన్నికైన కమిటీ సభ్యులు గ్రామంలోని సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా అసోసియేషన్ అడ్వైజర్లు వ్యవహరించారు.

## ఘనంగా అమరవీరుల సంస్కరణ దినోత్సవం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు చరిత్ర విభాగం, ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్.జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకోవడానికి కారణాలను వివరిస్తూ తన శాంతి మంత్రంతో ఎందరి




హృదయాలనో జయించిన మహాత్ముడు తుపాకి తూటా ముందు ఓడిపోయాడని తెలిపారు. 1948 జనవరి 30న ఢిల్లీలోని బిర్లా హౌజులో ప్రార్ధనా కార్యక్రమానికి హాజరగుటకు వెళ్తూ హత్య చేయబడ్డ సంఘటన గురించి వివరించారు. ఎంతో మంది వీరులు దేశం కోసం, ప్రజలకోసం తమ ప్రాణాలనే త్యాగం చేశారన్నారు. చరిత్ర అధ్యాపకులు సిహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గాంధీజీ జీవిత విశేషాల గురించి వివరించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ వై.సుధాకర బాబు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఏ విధంగా ముందుకు సాగాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







# అండగా ఉంటా...అధైర్యపడొద్దు....!!

**ఉమ్మడి ప్రకాశంలో భువనేశ్వరమ్మ 'నిజం గెలవాలి' యాత్ర**

**చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక మృతి చెందిన బాధిత కుటుంబాలకు పరామర్శ**

**కుటుంబాలకు ఓదార్పు, రూ.3లక్షలు ఆర్థిక సహాయం**

**పర్చూరులో ఏలూరి, ముక్తినూతలపాడులో దామచర్ల ఘన స్వాగతం**

బాపట్ల, ప్రకాశం, మేజర్‌న్యూస్ : నారా భువనేశ్వరమ్మ చేపట్టిన 'నిజం గెలవాలి' యాత్రం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో దిగ్విజనంగా కొనసాగుతోంది. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు కలత చెందిన మృతి చెందిన కుటుంబాలను పరామర్శిస్తూ... ఓదారుస్తూ... భరోసాను ఇస్తూ యాత్ర కొనసాగుతోంది. అధైర్య పడకండి అండగా ఉంటానని భరోసా ఇస్తున్నారు. ఆప్యాయంగా పలకరిస్తూ కష్ట సుఖాలు తెలుసుకుని కుటుంబ పెద్దగా ఆత్మీయతను పంచారు. పర్చూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు సారథ్యంలో మహిళలు భువనమ్మ తోడుగా కదిలి వచ్చారు. ఎన్టీఆర్ కుమార్తె చంద్రన్న సతీమణిని చూసేందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు మహిళలు పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం తెలిపారు. పులుత చిన్న నందిపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి నారా భువనేశ్వరి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళలు భువనమ్మకు మేమున్నామంటూ అండగా ఉంటామని, బాబుకి రక్షణ కవచంలా ఉంటామని ధైర్యం చెప్పారు. బాబుతోనే మేమంటూ భరోసా ఇచ్చారు.

**చిననందిపాడులో...**

చంద్రబాబు అక్రమ అరెస్టుతో మృతి చెందిన కుటుంబాలకు భువనమ్మ అండగా నిలిచారు. పర్చూరు మండలం చిననందిపాడులో మనస్తాపంతో చనిపోయిన మువ్వా సింగారావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. ఆ కుటుంబ స్థితిగతులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆమెకు వివరించారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షల చెక్కును భువనేశ్వరి అందజేశారు.ఏకష్టం వచ్చినా నేనున్నానంటూ అభయమిచ్చారు.

**చెరుకుపల్లిలో....**

రేపల్లె నియోజకవర్గంలోని చెరుకుపల్లి మండలం, చెరుకుపల్లి గ్రామంలో కోట వెంకటేశ్వరరావు కుటుంబాన్ని భువనేశ్వరమ్మ పరామర్శించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక కోట వెంకటేశ్వరరావు (60) గుండెపోటుతో 10-09-2023న మృతి చెందారు. వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వరరావు చిత్రపటానికి భువనేశ్వరమ్మ ఘన నివాళులర్పించారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించారు.

**యద్దనపుడిలో....**

యద్దనపూడి గ్రామానికి పర్చూరు మండలం చిన్న నందిపాడు నుంచి బయలుదేరిన నారా భువనేశ్వరికి ప్రజలు అడుగడుగునా స్వాగతం పలికారు. చంద్రబాబు అక్రమ అరెస్టు కారణంగా మనస్తాపంతో మృతి చెందిన నాగేశ్వరరావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి రూ.3 లక్షల చెక్కు అందజేశారు.

**భువనేశ్వరమ్మకు ఘన స్వాగతం....**

తొలుత యద్దనపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మహిళలు భువనమ్మకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈసందర్భంగా తెలుగు మహిళ యద్దన పూడి మండల అధ్యక్షురాలు కృష్ణవేణి ఆమెకు ఘన స్వాగతం పలికారు. మహిళలను ఆప్యాయంగా పలక రించి అభివాదం చేశారు. అంతకుముందు జాగర్ల మూడిలో మహిళలు పెద్దఎత్తున రోడ్డుపైకి వచ్చి భువనేశ్వర్‌కి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనురాధ మాజీ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్, పర్చూరు యద్దనపూడి చిన్నగంజాం ఇంకొల్లు కారంచేడు మార్టూరుమండల అధ్యక్షులు పాల్గొన్నారు.

**ముక్తినూతలపాడులో.....**

ఒంగోలు నగర పరిధిలోని ముక్తినూతలపాడు గ్రామంలో నారా భువనేశ్వరమ్మ పర్యటించారు. నిజం గెలవాలి యాత్రలో భాగంగా కీ.శే సూధనగుంట వెంకట్రావు కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ 3 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముందుగా మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ భువనేశ్వరమ్మకు ఘన స్వాగతం పలికారు. ఎన్టీఆర్ బిడ్డను చూసేందుకు మహిళలు అత్యధిక సంఖ్యలో విచ్చేశారు. ఆమెతో కరచాలం చేసేందుకు ఆసక్తిని కనబర్చారు.

## సుప్రీం కోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు

**చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం పెట్టినవన్ని అక్రమ కేసులే**

**టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని జగన్ ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిందని, ఇది జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ విమర్శించారు. స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూకసాని బాలాజీ మాట్లాడుతూ అధికార గర్వంతో జగన్‌రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీం కోర్టుతీర్పుతో వెల్లడైందని, ఐఆర్ఆర్ కేసులో సహ నిందితులపై ఉన్న ఉత్తర్వులు చంద్రబాబుకూ వర్తిస్తాయన్న సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని నూకసాని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ జగన్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని నూకసాని ధ్వజమెత్తారు. జిల్లా అధికార ప్రతినిధి మొగల్ కాలేషా బేగ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పాలూరి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శి కేసన శేషమ్మ, జిల్లా మీడియా కో ఆర్డినేటర్ బెజవాడ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కొంచెం కష్టం....కొంచె ఇష్టం....!!

**ఆదిమూలపు వెంట నడవని కొందరు ముఖ్య నేతలు - ఎన్నికల సమీపిస్తున్న వేళ నేతల మధ్య కుదరని సయోధ్య**

**సొంత పార్టీ నేతల నుండే మంత్రికి అసమ్మతి సెగ - మంత్రి పాల్గొనే కార్యక్రమాలకు ముఖ్య నేతలు ఢుమ్మా**

సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : మంత్రి ఆదిమూలపు సురేష్‌కు సొంత పార్టీ నేతల నుండే అసమ్మతి సెగ తగులుతోంది. జగనన్న పంపించాడు... ఇక్కడకు వచ్చాను...నన్ను ఆశీర్వదించండి అని చెప్పడం తప్ప, మరొక విషయాలు మాట్లాడే ఆస్కారం లేకుండా పోయింది. ఆదిమూలపు సురేష్ రాకను కొండేపిలో సొంత పార్టీ నేతలే జీర్ణించుకోలేకపోతున్నారు. లోకల్ నాయకుడు అయితే ఓకే కాని నాన్ లోకల్ నాయకుడు వద్దంటూ అన్నీ మండలాల్లో కొంత మంది ముఖ్య నేతలు చాపక్రింద నీరులా అసమ్మతి సెగ లేపుతున్నారు. ఈ క్రమంలో ఆదిమూలపు సురేష్ పాల్గొనే కార్యక్రమాలకు ముఖ్య నేతలు ఎవ్వరూ వెళ్లకుండా ఢుమ్మా కొడుతున్నారు. సీత రామకల్యాణ మండపంలో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల అవగాహన కార్యక్రమం విజయసాధనకు ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కాని ఆ కార్యక్రమానికి ముఖ్య నేతలు ఎవ్వరూ పాల్గొనలేదు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇంకా కొండేపిలో అసమ్మతి నేతలు గాడిలో పడలేదు. కొండేపిలో పరిస్థితులను పరిశీలించి అధిష్టానం పునరాలోచన చేసిన అభ్యర్థి ఎంపిక మరో సారి జరిపే అవకాశాలు కూడా లేకపోలేదని సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు.

**కష్టపడి చదవి ఉన్నత స్థాయికి ఎదగాలి - మంత్రి ఆదిమూలపు**

ప్రతి ఒక్కరు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని మంత్రి



ఆదిమూలపు సురేష్ అన్నారు. మీ పై నమ్మకం పెట్టుకున్న అమ్మ నాన్న కు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం నాయకులతో కలిసి అల్ ఇన్ వన్ గైడ్‌లు విద్యార్థులకు పంపిణి చేశారు. కార్యక్రమంలో రాజేడీ ఇంచార్జి జిల్లా విద్యాశాఖధికారి సుబ్బారావు, మూడు మండలాల విద్యాశాఖాధికారులు, సురేఖ, రవిచంద్ర, జడ్పీటీసీ మారెడ్డి అరుణ కుమారి, నాయకులు ఏ. కోటిలింగయ్య, జీ. మురళి, ఎం. వేంకటాద్రి రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, మూడు మండలాల విద్యార్థులు, ఉపాధ్యాయులు. విద్య కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు

# వాసవి గ్రానైట్ శిద్దా సుబ్బారావు ఇకలేరు







చీమకుర్తి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సోదరుడు, శ్రీవాసవీ గ్రానైట్ అధినేత శిద్దా వెంకటసుబ్బారావు (84) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి మృతి చెందారు. మంగళవారం చీమకుర్తిలో వెంకట సుబ్బారావు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బారావు భౌతికకాయాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. వెంకట సుబ్బారావు కుమారులు శిద్దా హనుమంతరావు, శిద్దా సుధాకర్ను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, టిటిడి బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్, శిద్దా పాండురంగారావు, శిద్దా నాగేశ్వరరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా కృష్ణారావు, కృష్ణసాయి గ్రానైట్స్ అధినేత శిద్దా హనుమంతరావు దంపతులు, యాపిల్ గ్రానైట్ అధినేత శిద్దా సూర్యప్రకాశరావు దంపతులు, శిద్దా సురేష్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా ఆంజనేయప్రసాదు, శిద్దా సాయిబాబు, శిద్దా పెద్దబాబు, టిడిపి నాయకులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, గొల్లపూడి సుబ్బారావు, కందిమళ్ళ గంగాధరరావు, గోల్డెన్ గ్రానైట్ మేనేజర్లు గిరిబాబు, ఫణికుమార్, కామాక్షి గ్రానైట్ మేనేజర్ శిద్దా శ్రీనివాసరావు, శిద్దా పవన్‌కుమార్, చల్లగండ్ల హనుమంతరావు, బొమ్మిశెట్టి కిరణ్, నూకల సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణ వైయస్సార్ సీపీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు మంగళ వారం ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి గాంధీ చిత్రపటా నికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. మహాత్మగాంధీ ఆశయసాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర గల మహాత్మా జ్యోతిబా పూలే స్కూల్ (బీసీ వెల్ఫేర్ హాస్టల్) నందు గాంధీ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా గాంధీజీ చిత్రపటానికి పూలు సమర్పించి గాంధీజికి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఇక్కడి బాలికలకు స్వచ్ఛ భారత్ టాపిక్‌పై డిబేట్ నిర్వహిం చడం జరిగింది విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాసవి క్లబ్ ఆదర్శ్ కపుల్ మార్కాపురం వారు విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ గిఫ్ట్ అందించారు. అనంతరం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, పాఠశాల సిబ్బంది వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ (మల్టిపుల్) నారాయణం, తులసి స్వప్న, వాసవి క్లబ్ ఆదర్శ్ కపుల్స్ మార్కాపురం ప్రెసిడెంట్ కందూరి రవి కుమార్, సెక్రటరీ గ్రంధిశిల సురేష్ బాబు, ట్రెజరర్ యక్కలి నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## అద్దంకి వాసవి నగర్ లో చోరీ

### - 3.5 లక్షల విలువైన బంగారం, నగదు అపహరణ



అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణంలోని వాసవి నగర్ లో ఇంటి తాళం పగలగొట్టి చోరీ జరిగిన సంఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. సిఐ పి కృష్ణయ్య అందించిన సమాచారం మేరకు వాసవి నగర్ లో నివాసం ఉంటున్న దేసు శివ నాగ రమేష్ బాబు కుటుంబం గత శుక్రవారం ఒడిస్సా రాష్ట్రంలోని పూరీ జగన్నాథ్ ఆలయాన్ని దర్శించుకునేందుకు వెళ్లారు. తిరిగి మంగళవారం ఉదయం ఇంటికి చేరుకుని చూసేసరికి ఇంటి తలుపు తాళం పగలగొట్టి ఉండటాన్ని గమనించారు. దొంగతనం జరిగిందని గుర్తించి లబోదిబోమంటూ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సిఐ కృష్ణయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు రంగ ప్రవేశం చేసి పరిశీలించారు. ప్రహరీ గేటు తాళం వేసి ఉండటంతో గోడ దూకి లోపల ఉన్న ప్రధాన వాకిలి తాళం పగలగొట్టి లోనికి ప్రవేశించి ఉండవచ్చని గుర్తించారు. అయితే గత నాలుగు రోజులలో దొంగతనం ఎప్పుడు జరిగిందో తెలిసే పరిస్థితి లేదు. బీరువాలో ఉంచిన బంగారు ఆభరణాలు, డబ్బు కలిపి 3.5 లక్షల విలువ చేస్తాయని ఇంటి యజమాని రమేష్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధ్యాహ్నం తర్వాత వేలిముద్ర నిపుణులు రంగ ప్రవేశం చేసి నమూనాలు సేకరించారు. ఎవరైనా తీర్థయాత్రలకు, శుభకార్యాలకు వెళ్లేవారు విలువైన వస్తువుల భద్రత కోసం పోలీసులకు సమాచారం అందించాలని అలా అందించినట్లయితే పోలీసుల నిఘా ఉంచడం జరుగుతుందని సిఐ కృష్ణయ్య తెలిపారు.

## నిజం గెలవాలి యాత్రకు తరలిరండి



దొనకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో మనస్థాపానికి గురై మృతి చెందిన కుటుంబాలను పరామర్శించడానికి నేడు దర్శికి విచ్చేయుచున్న నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్రకి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభి మానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వర కోరారు.

## ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాం

### - ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: గత నాలుగున్నర సంవత్సరాల తన పదవీకాలంలో ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇచ్చానని మార్కాపురం శాసనసభ్యులు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పానుగంటి మురళి, డైరెక్టర్లు ఊటుకూరు సురేష్, చక్క సత్యనారాయణ లకు అవకాశం కల్పించిన సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు ఆయనను కలిసి ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్గా అవకాశం కల్పించామన్నారు. దేవస్థానంలో నాలుగు గోపురాల నిర్మాణానికి భక్తుల సహకారంతో 12. 5 కోట్ల రూపాయలు విరాళాలు వచ్చాయని అందులో సుమారు ఏడు కోట్ల రూపాయలు ఆర్య వైశ్యులు వివారాలుగా అందజేశారన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా ఆర్యవైశ్యులకు అవకాశం కల్పించా అని, అలాగే గత మూడుసార్లుగా మార్కెట్ యార్డు నందు ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు రెండు టన్నెల్స్ పూర్తి అయ్యాయని, వచ్చే సీజన్ నాటికి ఈ ప్రాంతానికి వెలిగొండ జలాలు వస్తాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మార్కాపురం పట్టణానికి మెడికల్ కాలేజ్ మంజూరు చేయడం పట్టణ అభివృద్ధికి నిదర్శనం అన్నారు. వచ్చే ఏడాదికి మెడికల్ కాలేజ్ నిర్మాణం పూర్తయి తరగతులు జరుగుతాయని, ఫలితంగా వచ్చే పదేళ్లలో మార్కాపురం పట్టణం మెడికల్ హబ్ గా రూపాందుతుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో ఆర్య వైశ్యులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ శేషగిరిరావు, ఆర్యవైశ్య నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ కొత్త కృష్ణ, రామడుగు శ్రీనివాసులు, జవ్వాజి గున్నాథం, బచ్చు జనార్దన్, పూటు కూరి రామకృష్ణ, పెరుమాళ్ళ సురేష్, వాసవి క్లబ్ నాయకుడు వెంకటేశ్వర్లు, పోలేపల్లి లక్ష్మీనారాయణ, ఎక్కలి శేషగిరి రావు, సోమిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మరియమ్మకి తెలుగు తమ్ముళ్లు ఘన నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హనుమంతపురం పంచాయతీలో గల వెంకటరాయుని పల్లె ఎస్సీ కాలనీలో గ్రామ పార్టీ అధ్యక్షులు సలికినీడి రాజేష్ నాయనమ్మ గారైన చలికినీడి మరియమ్మ 70 సంవత్సరాలు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళ వారం మరణించిందిఆమె మృతదేహానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు దేవిరెడ్డి రఘునాథ కాశిరెడ్డి, గాయం రామిరెడ్డి, మురహరి నరసయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, కూరాకు బాలనారాయణ యాదవ్, పగడాల శ్రీరాములు రెడ్డి, నాగోరి కోటయ్య, రూబేను పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది. వెంకటరాయునిపల్లి ఎస్సీ కార్యకర్తలు నివాళులు అర్పించడం జరిగినది. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరియమ్మ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంటలోనే బాధితురాలికి పోగొట్టుకున్న పర్స్ అప్పగించిన పోలీసులు



అద్దంకి, మేజర్ న్యూస్: పర్సు పోగొట్టుకున్న మహిళకు గంట వ్యవధిలోనే పోలీసులు వెతికి పోయిన పర్స్ ను బాధితురాలకు అప్పచెప్పారు. ఈ సంఘటన సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వద్ద మంగళవారం జరిగింది. సిఐ కృష్ణయ్య అందించిన సమాచారం మేరకు పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గురిజావోలు గ్రామానికి చెందిన భక్తురాలు అంజమ్మ మంగళవారం ఉదయం సింగం కొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి వచ్చింది. ప్రసాదం కౌంటర్ వద్దకు వెళ్లిన ఆమె చేతిలోని పర్స్ ను బక్కుల రద్దీలో ఎక్కడో పోగొట్టుకుంది. పర్స్ పోగొట్టుకున్న ఆమె వెంటనే అద్దంకి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పర్సులో నాలుగు చివర్ల బంగారు నల్లపూసల దండ, 2400 నగదు ఉన్నట్లు తెలిపింది. వెంటనే స్పందించిన పోలీసులు సింగరకొండ వద్దకు చేరుకుని చుట్టు ప్రక్కల గాలించారు. ఈ లోగా పర్స్ దొరికిన యువకుడు స్థానికుల ద్వారా పోలీసులకు అందించారు. ఆ వస్తువులను బాధితురాలకు అందించటంతో పోలీసులు సకాలంలో స్పందించడంతోనే పోగొట్టుకున్న తన పర్స్ లభించినట్లు ఆమె వెల్లడించారు.

## రైల్వే పోలీసుల అదుపులో రైల్వేసామాగ్రి దొంగలించిన దొంగలు

గిద్దలూరు, మేజర్ న్యూస్: గిద్దలూరు రైల్వే స్టేషన్ పరిధిలో ట్రాక్ మిషన్ సైడింగ్ లో ఉన్న ఓహెచ్ఈ టవర్ కర్ నుండి 150 కేజీల కాంటాక్ట్ వైర్లను మరియు 150 కేజీల క్యాటనరీ వైర్లు మరియు గ్రాస్ ఐటమ్ దొంగతనానికి గురయ్యాయి. మరుసటి రోజు ఎస్ఎస్ఈ, టిఆర్డి ,జిఐడి వారి సిబ్బంది టవర్ వద్దకు వచ్చి చూడగా డోర్ తాళం పగలగొట్టి అందులో ఉన్న మెటీరియల్ ను దొంగలించిన విషయాన్ని గమనించి గిద్దలూరు ఆర్పిఎఫ్ సిబ్బందికి తెలియజేయగా ఉన్నత అధికారులు డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఆర్పిఎఫ్ గుంటూరు శ్రీ సత్య హరి ప్రసాద్ వారి ఆదేశాల మేరకు ఏర్పాటుచేసి విచారణ కొనసాగించారు. ఈ విచారణలో భాగంగా గిద్దలూరు



ఆర్పిఎఫ్ ,క్రైమ్ బ్రాంచ్ గుంటూరు ,క్రైమ్ బ్రాంచ్ హెడ్ క్వార్టర్ సికింద్రాబాద్ సిబ్బంది ఒక టీమ్ గా ఏర్పాటు అయి విచారణ సాగించి చివరకు విచారణలో గిద్దలూరు మండలం కొంగలవీడు ఎస్టి కాలనీకి చెందిన 8 మంది రాచర్ల మండలం అనుమల వీడు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మొత్తం 9 మంది ఒక ప్రణాళికతో ముందు రోజులు రెక్కి నిర్వహించి టాటా ఏసీ ఫోర్ వీలర్ సహకారంతో దొంగతనానికి పాల్పడ్డారని అనంతరం దొంగలించిన సొత్తును కొనుగోలు చేసిన విజయవాడకు చెందిన సతీష్ అనే కాపర్ వ్యాపారస్తుడు ను కూడా అదుపులో తీసుకొని అతని దగ్గర నుంచి సామాగ్రిని రికవరీ చేసుకుని నిందితులను అరెస్టు చేసినారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు సీఐ ఆర్పిఎఫ్, నాగరాజు సీఐ క్రైమ్ బ్రాంచ్ గుంటూరు, వీరబాబు క్రైమ్ సీఐ హెడ్ క్వాటర్, కె. ఖాదర్ బాషా యస్ ఐ క్రైమ్ బ్రాంచ్ గుంటూరు, శివప్రసాద్ భారత్ క్రైమ్ బ్రాంచ్ హెడ్ క్వార్టర్ , హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు మార్కాపురం, గిద్దలూరు ఎస్సై కే.పిచ్చిరెడ్డి,ఎ.ఎస్ఐ జనార్దన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ అల్తాఫ్ హుస్సేన్, దశరథ, కానిస్టేబుల్ శేషయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది మాట్లడుతూ ఎవరైనా రైల్వే సామగ్రి దొంగలించిన మరియూ దొంగలించిన సామాగ్రి తెలిసి తెలియక కొన్న కూడా ఇద్దరూ రైల్వే యాక్ట్ ప్రకారం శిక్షారులు కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో దాడులు

### - 13 మద్యం బాటిళ్లు స్వాధీనం, ఒకరు అరెస్ట్



కంభం, మేజర్‌న్యూస్: పట్టణం లోని స్థానిక బస్టాండ్ సమీపంలో మంగళవారం అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని కంభం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నారు. కంభం బస్టాండ్ సమీపంలో అక్రమంగా మద్యం తరలిస్తుండగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 13 (180ఎం.ఎల్) మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం తరలించినా అక్రమంగా మద్యం అమ్మినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖోఖో పోటీల్లో స్పందన విద్యా సంస్థల విద్యార్థినులు ప్రతిభ



రాచర్ల, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర ఖోఖో పోటీలలో తృతీయ బహుమతిని స్పందన విద్యా సంస్థల విద్యార్థినులు సాధించారు. గిద్దలూరు నియోజకవర్గం స్థాయిలో జరిగినటువంటి ఆడుదాం ఆంధ్ర ఖోఖో పోటీలలో రాచర్ల మండలం తరపున ఆడిన స్పందన విద్యాసంస్థల విద్యార్థినులు జి.వి.లయ, కె.సౌమ్యా రెడ్డి, జి.లక్ష్మీ కల్యాణి, జి.లక్ష్మీదేవీ, జి.ఉదయలక్ష్మి తృతీయ బహుమ తి సాధించినట్లు ఆ పాఠశాల యాజమాన్యం తెలిపారు. విద్యార్థినిలకు ప్రభుత్వం వారు అందించిన సర్టిఫికెట్లు, మెడల్స్, ట్రోఫీని బహూకరించడం జరిగినది. ఈ సందర్భంగా స్పందన విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు ఆటల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి ఇష్టమైన ఆటలో ప్రతిభ చూపించి విజేతలుగా గెలవాలని ఆకాంక్షించారు. విద్యా ర్థినీ విద్యార్థులు ఆటల పట్ల మక్కువ చూపించుటకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ క్లాసులు నిర్వహించడం వలన ఈ అవార్డులు తమ విద్యాసంస్థలకు వచ్చాయని తెలియజేశారు.

## గాంధీ బాటలో నేటి యువత పయనించాలి



పీ.సి.పల్లి, మేజర్‌న్యూస్: మహాత్మ గాంధీ బాటలో నేటి యువత పయనించాలని టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య అన్నారు. మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు బీసీ సెల్ కార్యదర్శి కోమటికుంట్ల వీరయ్య, తెలుగు యువత మండల అధ్యక్షులు ఏనుగంటి నాగేంద్రబాబు, మూలె వెంకటేశ్వర్ రెడ్డి, గుంటగాని జోసెఫ్, మలినేని వెంకటేశ్వర్లు, మాదాసు చిన్న బ్రహ్మయ్య, మూల మహేందర్ రెడ్డి, జంపని రమణారెడ్డి, మోత్కూరి మహేంద్ర, కసిరెడ్డి ఓబుల్ రెడ్డి, వేమూరి శ్రీను, సంగన వీరాస్వామి రెడ్డి, మాదారపు సాయి, తాటికొండ రామారావు, పువ్వాడి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యశాలను ఆర్‌డిడి సందర్శన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రం జరుగుమల్లిలో ఉన్న ఆయుర్వేదశాలను ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ జి.పద్మజాతి మంగళవారం సందర్శించారు. తొలుత మెడికల్ వైద్యాధికారి శ్రీలక్ష్మిని ఓపిల సంఖ్య ప్రతిరోజు ఎంతమంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో రోగులకు సంబంధించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఆయుర్వేదశాల భవనం పెచ్చులూడి కింద పడే దిశలో ఉన్నాయని ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నట్టు గమనించినట్టు డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా అధికార దృష్టికి తీసుకు వెళ్తామని దీనికి వీలైనంతవరకు మరమ్మత్తులు చేయించే విధంగా కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈమెతోపాటు మెడికల్ అధికారి శ్రీలక్ష్మి, ఎంఎన్ఓ ఎం.శ్రీనివాసరావు ఉన్నారు.

# యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత జగనన్నకే దక్కింది



రేపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి నేటి వరకు ఆంధ్ర రాష్ట్ర యువతకు లక్షల్లో ఉద్యోగాలు కల్పించారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు .మంగళవారం స్థానిక ప్రభుత్వ ఏ.బి.ఆర్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి శాఖ సీడాప్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ను ఎంపీ మోపిదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ అవినీతికి సిఫారసులకు తావు లేకుండా ప్రతిభను ఆధారం చేసుకుని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు గతంలో డబ్బు బలంతో ఉద్యో గాలు సంపాదించే వారిని ప్రస్తుతం అలాంటిదేమీ లేకుండా ప్రతిభ ఆధారంగానే అర్హులైన వారి పూర్తి సమా చారంతో అటు సామాజిక మాధ్యమాల లో ఇటు కార్యాలయ ఆవరణలో డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేస్తున్నారని తద్వారా ప్రతిభ ఉన్న ఏ నిరుద్యోగి ఉద్యోగానికి దూరం కాకూడదని దృఢ సంకల్పంతోనే ప్రతిభను ఆధారం చేసు కుని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా రన్నారు. వైయస్సార్ పార్టీ రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుంచి టెక్నికల్ విద్యను అందించాలని విద్యా రంగంలో సమూలమైన మార్పులను తీసుకువచ్చి విద్యారంగంపై చెరగని ముద్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దక్కించుకున్నారని డాక్టర్ తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజీ రావు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా కి ప్రముఖ కంపెనీలు పాల్గొనగా 758 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలు కు హజరు కాగా, కంపెని ప్రతినిధులు 236 మంది అభ్యర్థులను సెలక్ట్ చేసుకోవటం జరిగిందని తెలిపారు. జిల్లా లో జరుగుతున్న స్కిల్ హబ్, స్కిల్ కాలేజ్ లలో జరుగుతున్న ట్రైనింగ్ లు గురించి రాబోవు జాబ్ మేళాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ, వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, వైఎస్ఆర్ పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, ప్రభుత్వ ఏబీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ రవి చంద్ర, యంగ్ ప్రొఫె. షన్ హారిక సౌగంధి , జిల్లా ప్లేస్మెంట్ ఆధికారి శ్రీనివాస్ బీగాల నైపుణ్యా భివృద్ధి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సురేష్‌ని కలవండి... సమస్యలను పరిష్కరించుకోండి: బత్తిన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు కొండేపి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజల సమస్యల కోసం వాటిని పరిష్కారం మార్గం కోసం మంత్రిని కలవండి సమస్యలను పరిష్కరించుకోండి అంటూ మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. మంగళవారం మండల వైసీపీ కన్వీనర్ మాట్లాడుతూ మండలంలో పలు సమస్యలు ఉన్నప్పటికీ ఆ సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఎదురు చూసే సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా ప్రస్తుతం రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ఇంచార్జ్ బాధితులు అప్పగించడంతో వీలైనంత వరకు వచ్చిన ప్రజలను సమస్యలను పరిష్కార మార్గం మంత్రి చూపిస్తున్నారని ఆయన సందర్భంగా తెలిపారు. సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజలు నిరాశ చెందకుండా నేరుగా మంత్రిని కలవండి సమస్యను పరిష్కారం అవుతుందని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు.

## సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. తెలుగుదేశం పార్టీ ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు. అక్రమ కేసులు పెట్టి వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవాలని చూస్తున్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు వెంటే ఉన్నారు. వైసీపీపై అసంతృప్తితో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీని వీడుతున్నారు. పార్టీలో జగన్ తన ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను పావులుగా వాడుకుంటున్నారు. తెలుగుదేశం- జనసేన ప్రభుత్వంలో మద్య ధరలను తగ్గిచండంతో పాటు 18 ఏళ్లు నిండిన మహిళలకు 'మహాశక్తి' పథకం కింద 'ఆడబి గుడ్డ నిధి'గా నెలకు రూ. 1,500లు దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తుంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్వ మల్లికార్జునరెడ్డి, మాజీ కన్వీనర్ అంబటి వీరారెడ్డి, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి కొప్పుల సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి కొప్పుల రామిరెడ్డి, జై ప్రకాష్ నాయుడు, ఎలకపాటి చెంచయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారుల నుండి నన్ను, నా కుటుంబాన్ని రక్షించండి

**- జిల్లా కలెక్టర్‌కి, ఎస్పీకి బాధితుడు వినతి**

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక ఎన్టీఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కన సర్వేనెంబర్ 349/1 లో0.08 సెంట్లు గల భూమిని వెలుగు నరసింహారావు ప్రసాద్ అను నాకు మా పెద్దల పై ఉన్న స్థిర ఆస్తి సక్రమించింది ఈ భూమిని కసునూరి. మౌలాలి మల్లెబోయిన ప్రసాదు అనువారు రాత్రికి రాత్రి ఫెన్సింగ్ వేసి కబ్జాకు చేశారు. ప్రభుత్వ ఆ రహదారి పోతున్న కానీ ఏ అధికారి కూడా స్పందించకుండా చూస్తూ పోతున్నారు. ఇందు నిమిత్తము నేను ప్రకాశం జిల్లా కలెక్టర్‌ని, జిల్లా ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వటం జరిగినది. నాకు ఈ భూమి ఏ విధంగా సంక్రమించిందో వివరించెదను గతంలో 1962లో మా తాత అయిన ఎలుగు కొండయ్యకు 8 సెంట్లు ఆర్ అండ్ బి రోడ్డు నిమిత్తము 0.01 తీసుకొని దానికి నష్టపరిహారంగా రుసుము కూడా ఆర్ అండ్ బి వాళ్ళు చెల్లించినారు. మిగిలిన 7 సెంట్లు మా నాన్న అయినా ఎలుగుల లక్ష్మీ నరసయ్య పేరు మీద ఉన్నది ఆ తర్వాత 2005లో నా పేరు అయినా వెలుగు నరసింహ ప్రసాద్ నా పేరు మీద రికార్డులో నమోదయున్నది. ఆ తర్వాత నేను ప్రభుత్వ టీచర్లు కాబట్టి ఉద్యోగరీత్యా విజయవాడలో ఉద్యోగం చేసుకుంటూ అక్కడనే నివసిస్తున్నాను ఇదే అదును చూసుకొని మా బంధువైన ఎలుగు. కాశయ్య పేరుపై 2018లో దొంగ రికార్డు సృష్టించి నసరే సాహెబ్ అనువారు కొనుగోలు చేసినట్టు అది కూడా సర్వే నెంబరు 118 /2ఎగా దొంగ రికార్డు సృష్టించారు. ఈ నాసర్ సాహెబ్ కసునూరు. మౌలాలి అనే వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేసినట్టు ఈ కసునూరి. మౌలాలి 2018లో మల్లెబోయిన వెంకటేశ్వర్లు రిజిస్ట్రేషన్ చేసినట్టు ఈ విధంగా దొంగ రిజిస్ట్రేషన్ చేసుకుని నేను లేని సమయాన్ని చూసుకొని రాత్రికి రాత్రికి ఫినిషింగ్ వేయటం జరిగింది. దుర్మార్గపు చర్యని నా పితరులైన ఆస్తిని నాకు దక్కే విధంగా సాయం చేయగలరని స్థానిక తాసిల్దార్‌కి ఆర్డిఓకి జిల్లా కలెక్టర్ వారిని ఎస్పీకి వినతి పత్రం ఇవ్వడం జరిగినది మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సచివాలయ జిఎస్ కన్వీనర్ పొల్ల సుబ్రహ్మణ్యం ఈ స్థలంపై స్థానిక తహసిల్దార్‌కు కలెక్టర్‌కు గతంలో ఫిర్యాదు చేయగా అప్పుడు ఆ స్థలానికి వేసిన ఫెన్సింగ్‌ను తొలగించారని వారు తెలిపారు.ఆ స్థలాన్ని కబ్జా చేయుటకు పైవారు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

## 1వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో మంగళవారం గిద్దలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం పట్టణంలోని 1వ వార్డులో టిడిపి పట్టణ అధ్యక్షు డు సైదులు, టిడిపి సీనియర్ నాయ కులు దూదేకుల ఆదాం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముప్పూరి రాము సుబ్రహ్మ ణ్యం (మణ్యలు), మెకానిక్ సుబ్రహ్మ ణ్యం, దూదేకుల సిద్దయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలు కొనసాగిద్దాం




మార్టూరు, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ ఆశయాలు కొనసాగిద్దామని గుంటుపల్లి చందు అన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని వాసవి కార్యవర్గ సభ్యులు అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ మేరకు యద్దనపూడి వాసవి క్లబ్ వారు స్థానిక అమ్మ ఆశ్రమంలోని వృద్ధులు అన్నదానానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యవర్గం పోలిశెట్టి హనుమంతరావు, వంకాయల వెంకట శివ నాగ ప్రసాద్, దారా బాలసుబ్బారావు, పోలిశెట్టి బసవయ్య, కొత్తూరు వెంకట రాంబాబు, పివి నరసింహారావు పాల్గొన్నారు.

## నాదయోగి త్యాగరాజ స్వామికి స్మృత్యంజలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశం గర్వించదగ్గ ప్రముఖ వాగ్గేయకారుడు నాదయోగి త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలు ప్రారంభ సందర్భంగా ఒంగోలు నగరంలో శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ త్యాగరాజ స్వామి విగ్రహానికి ఒంగోలు నగర డి.ఎస్.పి విక్రమ శ్రీనివాసరావు పుష్ప మాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధి కన్నా రాముని సన్నిధి మిన్నయని భావించిన త్యాగయ్య సంగీతంలోని రాగ తాళాలను భగవన్నామస్మరణకే వినియోగించి నాదయోగిగా ప్రసిద్ధి చెందారని, ప్రత్యేకించి తన కీర్తనల ద్వారా తెలుగు భాషకు ఆనాడే వెలుగునిచ్చిన కారణజన్ముడు త్యాగయ్య అని ఆయన కొనియాడారు. లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీరాముడిపై ఆయన వ్రాసిన అనేక కీర్తనలు తెలుగు ప్రజల నాలుకలపై నేటికీ చిరస్మరణీయంగా ఉన్నాయని పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవ రాయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ కర్ణాటక శాస్త్రీయ సంగీతానికి పితామహుడిగా పేరుగాంచిన త్యాగరాజు కృతులకు భారతదేశమంతటా అత్యంత ఆదరణ ఉందని నేటితరం వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ట్రాఫిక్ డిఎస్పి విక్రమ శ్రీనివాసరావును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు మిడసల మల్లికార్జున రావు, కనమాల రాఘవులు, సింగంశెట్టి శివరామకృష్ణ, మా మూర్తి, అనుముల మహేంద్ర కుమార్, బొమ్మరాజు మారుతీ భాస్కర శర్మ తదితరులు పాల్గొని త్యాగరాజ స్వామి వారికి పూలమాలలు వేశారు.

## టిడిపి ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ : మండవ జయంత్‌బాబు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ శిక్షణా తరగతులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో 7, 8 క్లస్టర్లకు శిక్షణా కార్యక్రమాలు జరిగినవి. ఈ శిక్షణా కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు చౌటా శ్రీనివాసరావు, నాగినేని రామకృష్ణ, మానం రమేష్, అనంతవరం దేవా, ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని గురించి జయంత్ బాబు, రామక్రిష్ణ మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, మహా శక్తి పథకం, అమ్మ వందనం క్రింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి వర్తిస్తుందని, మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి మద్దిపాడు మండల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడియాల రఘుబాబు, వెల్లంపల్లి ఎంపీటీసీ అద్దేపల్లి భవాని, మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు ప్రభాకర్ రావు, మద్దిపాడు గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు అనిల్, క్లస్టర్ ఇంచార్జిలు దేవా బత్తిన ప్రసాద్ రావు, పాటిబండ్ల అజయ్ బాబు, యూనిట్ ఇన్చార్జి ముళ్లూరి మురళి, సీతారాంపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ నందరావు (సర్పంచ్) మండవ గోపీచంద్, దొడ్డవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డెంపూడి శ్రీనివాసరావు, గడియపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల శ్రీను, నావులూరి శ్రీకృష్ణ, రావి ఉమామహేశ్వరరావు, నరసింహారావు, ఆర్ల రామాంజనేయులు, నాయుడు భానుచందర్, వేల్పుల నాగరాజు, ఎర్రగర్ల చైతన్య కృష్ణ, చుంచు హరిబాబు, యాసం శ్రీను, కొప్పోలు అంకమ్మ, హకీం, అమానుల్లా, వాజిద్, అబ్దుల్ వహాబ్, అబ్దుల్ రెహమాన్, గౌస్, అడ్డాల కోటయ్య పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి : కలెక్టరేట్ వద్ద బిటిఏ ఆందోళన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ బిటిఏ ప్రకాశం జిల్లా శాఖ కలెక్టరేట్ వద్ద జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కర్ర దేవ సహాయం అధ్యక్షతన నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పరె వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వంనిరంకుశ విధానాలు అవలంబిస్తూ ఉపాధ్యాయుల ఉద్యోగుల ప్రయోజనాలను గాలికి వదిలేసిందని ఎండకట్టారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పారాబత్తిన జాలరామయ్య మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం బిటిఏ చేపట్టిన మూడు దశల పోరాటాన్ని సంపూర్ణంగా విజయవంతం చేయాలని, ఫిబ్రవరి 5వ తేదీ విజయవాడలో జరిగే మహా ధర్నా కార్యక్రమానికి జిల్లా నుండి వందలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్చూరి మాధవరావు మాట్లాడుతూ పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు మద్దిరాల శరత్ చంద్రబాబు, పాలేటి సువర్ణ బాబు, జిల్లా నాయకులు జగన్నాథం ప్రసాదరావు, ఏల్చూరి భాగ్యం,ఎద్దు రమేష్,పల్లె కృష్ణమూర్తి, కొండమూరి కొండల రాయుడు, చక్క కోటేశ్వరరావు, లేళ్లపల్లి కృపా జయం, రాజేంద్రప్రస గద్దల యాకోబు, నూక తోటి సుబ్బారావు, పల్లె తిరుపతి స్వామి, చేబ్రోలు జీవనజ్యోతి, మిడసల కళ్యాణి, పాలెపోగు వెంకట్రావు, చిటితోటి రామకృష్ణారావు ఎం. అశోక్ బాబు, ఏ.రాజశేఖర్, ఏన్ కుమారస్వామ, దార్ల దానమ్మ,షేక్ ఫయాజ్, బత్తుల అర్జున్‌రావు, మేడికొండ మాధవరావు, గాలిమోటు భాస్కరరావ్, కాకర్ల మూడి ఉదయభాస్కర్, కస్కుర్తి సుబ్బారావు, పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి ప్రకాశంలో నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' యాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర కొనసాగనుంది. నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి జైలులో రిమాండ్‌లో ఉన్న సమయంలో ఆయన అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అక్రమ అరెస్టు సంఘటనను చూసి తట్టుకోలేక మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఈ క్రమంలో చేపట్టిన 'నిజం గెలవాలి' కార్యక్రమం నేడు, రేపు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలు, దర్శి, కొండపి, కందుకూరు నియోజకవర్గాల్లో పర్యటించి బాధితులను పరామర్శించడం జరుగుతుందని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా. నూకసాని బాలాజీ పత్రిక ముఖంగా తెలియజేశారు. ప్రకాశం జిల్లాలోని టిడిపి-జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రెండు రోజులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**షెడ్యూల్ వివరాలు...**

- 30న మంగళవారం సాయంత్రం ఒంగోలు నియోజకవర్గంలోని ముక్తినూతలపాడు గ్రామ పర్యటన ముగిసింది.
- 31వ తేదీన బుధవారం ఉదయం దర్శి నియోజకవర్గం నందు దర్శి టౌన్
- 5వార్డు, ముండ్లమూరు మండలం - సింగన్న పాలెం గ్రామం, తాళ్ళూరు మండలం- గంగవరం గ్రామంలో పర్యటన. మధ్యాహ్నం కొండెపి నియోజకవర్గం నందు టంగుటూరు మండలం- టంగుటూరు గ్రామం, కొండెపి మండలం - ఉప్పలపాడు గ్రామంలో పర్యటన. సాయంత్రం కందుకూరు నియోజకవర్గము నందు ఉలవపాడు మండలం - టెంకాయ చెట్ల పాలెం గ్రామం, ఆత్మకూరు గ్రామంలో పర్యటించనున్నట్లు తెలియజేశారు.

## ఘనంగా డాక్టర్ గురుబ్రహ్మం అంత్యక్రియలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు చప్పరపు గురుబ్రహ్మం అంత్యక్రియలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆయన పార్థివ దేహాన్ని దేహాన్ని కనిగిరి టీడిపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పీడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, యంపిపి దంతులూరి ప్రకాశం, జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు దేవకీ సుబ్రహ్మణ్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ చిన మస్తాన్, టీడీపి నాయకులు రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, బేరి పుల్లారెడ్డి, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, ఐవి నారాయణ ,వైసీపి నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, ఎస్ మోహన్రెడ్డి, తమ్మనేని సుజాత సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

## జాతిపిత గాంధీజి వర్ధంతి వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వేటపాలెం గ్రామ సచివాలయం నందు గల గాంధీ విగ్రహానికి పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ప్రతి వెంకట సుబ్బారావు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్ప మాల వేసి అమర్ రహే జాతిపిత అని వినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధి అహింస సిద్ధాంతం అనుసరించి, భారతజాతిని ఐక్యమత్యంగా ఒక్కతాటిపై నడిపి, స్వాతంత్ర సమరం చేయడం జరిగిందని, ఫలితంగా భారత దేశమునకు స్వాతంత్ర్యం సాధించుకోవడం జరిగిందని,వారి నిరాడంబరత, సర్వమత సమ్మేళనానికి ఎంతో కృషి చేసినటువంటి త్యాగధనుడు. ఫలితంగా ఈ రోజున భారతీయులు దేశ విదేశాలలో తమఖ్యాతిని చాటుకోవడానికి ఎంతో దోహదపడ్డారు. అదే విధంగా వేటపాలెం గ్రామానికి పలుమార్లు మహాత్మా గాంధీ రావటమే గాక ఇక్కడ ఉన్నటువంటి ప్రఖ్యాత సారస్వత నికేతనం గ్రంధాలయం సందర్శించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కోటిస్వామి గుప్తా, రావి మస్తాన్ రెడ్డి, చుండూరు రవి, పంచాయతీ గ్రామ సచివాలయ 2 సెక్రటరీ శ్రీమతి .కే శివకుమారి, పులి వెంకటేశ్వర్లు, చుండూరి రామారావు, పద్మనాభుని రామకృష్ణ, యాద సుబ్బయ్య, పూల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బిబిఎహ జూనియర్ కాలేజీలో స్కాలర్షిప్ టెస్ట్



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కాలేజిలో సోమవారం ఒకటి నుండి పది ర్యాంకులు పొందిన విద్యార్థులకు కాలేజీ యాజమాన్యం బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బండ్ల బాపయ్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు బండ్ల బాపయ్య విద్యా సంస్థల అధ్యక్షులు బండ్ల అంకయ్య చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది. ప్రధమ బహుమతి అక్కల అజిత్ రెడ్డి, ద్వితీయ బహుమతి గుత్తి బాల సుహైల హన్షిని, తృతీయ బహుమతి బి.జయశ్రీ గెలుచుకోగా ఏడు మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోడూరి ఏకంబరేశ్వర రావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ లేళ్ళ కృష్ణమూర్తి, జాయింట్ సెక్రెటరీ వాసుదేవరావు, నిరత అన్నదాత గొల్లపూడి సీతారాం, కళాశాల ప్రిన్సిపాల్ బాలసుబ్రహ్మణ్యం, ఇన్చార్జి హెచ్ఎం బి.వీరభద్రయ్య పాల్గొన్నారు.

# మళ్లీ ఎమ్మెల్యే అన్నాకే టికెట్ ఇవ్వాలి: ఎమ్మెల్యే అన్నా వర్గీయులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు వర్గీయులు, సానుభూతిపరులు మీడియా సమావేశం నిర్వహించారు. అన్నా కావాలి, అన్నే రావాలి అనే నినాదంతో మళ్లీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబుకి అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించారని అన్నారు. కొంత మంది సొంత పార్టీ స్వార్థపూరిత నాయకులు ఆయన లోకల్ కాదని అనటం బాధాకరమని అన్నారు. 15 సంవత్సరాల నుంచి ఆయన నియోజకవర్గంలోనే ఉన్నారని అటువంటి వ్యక్తిని లోకల్ వ్యక్తి కాదని ముద్ర వేయడం తగదని అన్నారు. అంతేకాకుండా ఏ టైంలోనైనా ఎమ్మెల్యేకు ఫోన్ చేసిన ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండేవారని అన్నారు. రాష్ట్రంలోనే సీఎం జగన్ తర్వాత అత్యధిక మెజార్టీ తెచ్చుకున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబుకు అధిష్టానం మరో మారు అవకాశం ఇవ్వాలని అన్నారు. మరోమారు అధిష్టానం అవకాశమిస్తే ఇక్కడ లక్ష ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబును గెలిపించుకుంటామని అన్నారు.

ఈ మీడియా సమావేశంలో వైసీపీ నాయకులు మార్కెట్ మాజీ చైర్మన్ కోట నరసింహులు, డాక్టర్ బాల నరసింహారెడ్డి, దాసరి సంగీతరావు, ముద్దర్ల శ్రీనివాసులు, కావేటి ఈశ్వర్ నాయుడు, డాక్టర్ గోన రంజిత్ కుమార్, వైస్ ఎంపీపీ బండారి నోవెల్, గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ కాతా దీపిక, కౌన్సిలర్ దొంత లక్ష్మి దేవి, కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్ వలి, కో ఆప్షన్ సభ్యుడు జనార్ధన్, బాల చెన్నయ్య గిద్దలూరు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు నష్టపరిహారం అందించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా దుగ్గిరాలలో శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో ఈనెల 19న జరిగిన అగ్నిప్రమాద రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఘటనలో వేమూరు నియోజకవర్గంలో భట్టిప్రోలు,కొల్లూరు మండలాల పసుపు రైతులు అధికంగా ఉన్నారని,సుమారు పదివేల క్వింటాళ్ల పసుపు దగ్ధమైందన్నారు.ఈ రైతులకు ఇన్సూరెన్స్ తో సంబంధం లేకుండా ప్రభుత్వమే తక్షణం స్పందించి ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి కృష్ణమోహన్, యం సత్యనారాయణ,జి నాగరాజు,రైతు సంఘం నాయ కులు వేములపల్లి వెంకట రామయ్య,కె రామస్వామి, పప్పల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాటసారులకు వృద్ధులకు అన్నదానం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ ఆహార ధాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ అభిమాని రామరాజు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న రాజన్న ప్రసాదం సోమవారంకు 23 వ వారంకు చేరుకొంది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ పేదలు బాటసారులు, వృద్ధులు 200 మందికి వెజిటబుల్ బిర్యానీ, కలియా, మజ్జిగను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాతపూడి మనోహర్, పిట్ల భల్లారెడ్డి,శ్రీకాంత్ ,ఎట్రా దుర్గారెడ్డి ,శ్రావణ్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావుకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చీరాల



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో దివంగత నందిపాటి సుబ్బారావు ప్రధమ వర్ధంతి సందర్భంగా, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి , బాపట్ల వైసిపి సీనియర్ నాయకులు మోదుగుల బసవ పున్నారెడ్డి , వైసిపి నాయకులు కళ్లెం హరినాథ్ రెడ్డి , కర్లపాలెం మాజీ సర్పంచ్, బన్నారావురి శ్రీనివాసరావులు నందిపాటి సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పెన్షన్ దారులకు దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఏట్రావారి పాలెం ,బుద్దాం ,యాజలి గ్రామాలలో కోన చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో పింఛన్ దారులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ పాల్గొని పెన్షన్ దారులకు దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారామి రెడ్డి, మండల కన్వీనర్ ఏడుకొండలు వైసీపీ నాయకులు ,కర్లపాలెం-2 ఎంపీటీసీ అసిఫ్, చీరాల సత్యనారాయణ రెడ్డి,అక్కల శ్రీనివాస రెడ్డి, అట్ల నాగేశ్వరరెడ్డి ,బెనర్జీ, డీలర్ రవి పాల్గొన్నారు.

# గాద మధుసూదన రెడ్డికి అసెంబ్లీ సీటు కేటాయించండి

బాపట్ల, మేజర్‌న్యూస్: గాదె మధుసూదన రెడ్డి కి బాపట్ల అసెంబ్లీ సీటు కేటాయించాలనీ రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ విజయ్ సాయి రెడ్డిని కలిసి విజ్ఞాపన పత్రం అందజేసిన వైయస్సార్సీపీ బాపట్ల నియోజకవర్గం నాయకులు. రాజ్యసభ సభ్యులు, సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు, కోఆర్డినేటర్ విజయ్ సాయి రెడ్డిని తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిసి విజయసాయిరెడ్డి తో మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, స్థానిక ఎమ్మెల్యే పై ఉన్న వ్యతిరేకత, ఇటీవల పార్టీని వీడి అనేకమంది తెలుగుదేశం పార్టీలో చేరడం, తాజాగా పార్టీలో ఉన్న స్థితిగతులపై విజయసాయి రెడ్డికి తగిన ఆధారాలతో సహా అందజేసి బాపట్ల నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులకు అనుకూలంగా రెడ్డి సామాజిక వర్గానికి, అలాగే సీనియర్ నాయకులు గాదె వెంకటరెడ్డి కుమారుడు గాదె మధుసూదన్ రెడ్డికి కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



విజయ్ సాయి రెడ్డిని కలిసిన వారిలో వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గం నాయకులు అల్లం గోపీకృష్ణ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ముప్పిరి రాజశేఖర్, నల్లమోతు వారి పాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, పిట్టలవారి పాలెం జడ్పీటిసి భర్త గోవతోటి విజయ్, డేగల రవి రెడ్డి తదితరులు లున్నారు. అనంతరం మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి ని కలిసి బాపట్ల నియోజకవర్గ పరిస్థితిని వివరించారు.

# భారత రాజకీయాలలో ఆణిముత్యం సర్దార్ గౌతు లచ్చన్న

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: భారతదేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన దీశాలి,త్యాగశీలి, సర్దార్ గౌతు లచ్చన్న చిరస్మరణీయులని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ప్యొలీట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.మంగళవారం రాత్రి వేమూరు మండలం బలిజేపల్లి గ్రామంలో తెలుగుదేశం మరియు సర్దార్ గౌతన్న విగ్రహ నిర్మాణ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్దార్ లచ్చన్న విగ్రహాన్ని ఆనందబాబు,రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధు డిగానే కాకుండా స్వతంత్ర భారత రాజకీయాలలో కూడా తనదైన ముద్ర వేసిన ధీశాలి,త్యాగశీలి సర్దార్ గౌతు లచ్చన్న అన్నారు. బలహీన వర్గాలు,రైతులు,కార్మికుల ప్రగతి, సంక్షేమాల



కోసం ఆయన చేసిన ఉద్యమాలు చిరస్మరణీయ మన్నారు .ఉత్తరాంధ్ర నుంచి ఎగసిపడ్డ రాజకీయ కెరటం ఆయన అని కొనియాడారు. జీవితాంతం బలహీనవర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన పేదల ఆశాజ్యోతి లచ్చన్న అని పేర్కొన్నారు.దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత,సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి ఆయనేనన్నారు.

# రాబోయే ది తెదేపా, జనసేన ప్రభుత్వమే వేగేశన నరేంద్ర వర్మ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం గణపవరం పంచాయతి చినపులుగు వారి పాలెంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు. అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు .ఈ సంద్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాను.ఆశీర్వదించి రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీ తో



గెలిపించలని కోరారు.తెలుగుదేశం పార్టీ అధికారం లోకీ రాగానే మిని మానిఫెస్టో లో ని 6 పథకాలు అమలు చేస్తామని అన్నారు. వైసిపి ప్రభుత్వం లో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.0

# వైసిపి సానుభూతిపరులు అనగాని సమక్షంలో టిడిపిలో చేరారు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని కనగాల గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం కనగాల గ్రామానికి చెందిన కరిముల్లా ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలకు చెందిన వారిని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి అనగాని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మీ అందరికీ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రఫీ అబ్దుల్ మాచర్ల శ్రీనివాసరావు కట్ట మహేష్ కుశవర్తి అంజి



షేక్ అక్బర్ మహబూబ్ సుభాని అఖిల్ మీరా సాహెబ్ ఆళ్ల రామకృష్ణ యాదవ్ ఉయ్యూరు శివరామకృష్ణ మల్లాది రామకృష్ణ పి.కుమార్ స్వామి ఎం ఆర్ కె మూర్తి దివి రాంబాబు నాగల పున్నారావు వీరంకి వెంకట శివ పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల సి.యాస్ పురం విద్యార్ధుల రైతు సదస్సు

పిట్టలవాని పాలెం మేజర్‌న్యూస్: పిట్టల వాని పాలెం గ్రామంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుసంధానం అయినటువంటి కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సి.యాస్ పురం వ్యవసాయ నల్గోవ సంవత్సరం విద్యార్థులు రావేపు ప్రోగ్రాం లో భాగంగా రైతు సదస్సును ఏర్పాటు చేయడమైనది. ఈ సదస్సులో అసోసియేసెడ్ డీన్ డాక్టర్. నున్న త్రిమూర్తులు మాట్లాడుతూ విద్యార్థులు గత నాలుగు నెలల నుండి మన విలేజ్లో తిరుగుతూ రైతులతో మమేకమై రైతులు చేయు పద్ధతులు గురించి క్లుప్తంగా నేర్చుకునే రైతులు ఇంకా ఏవైనా చేయవలసిన పనులు ఉంటే రైతులకు వివరించి అధిక దిగుబడులు పొందడానికి సహకరించారని తెలియజేశారు.ఏరువాక నుండి డాక్టర్ ఎంసీ ఒబాయ, డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ కొత్తగా



ఏర్పడిన జిల్లాలో ఏరువాక కేంద్రం కొత్తగా ఏర్పాటు చేయడం ద్వారా ఈ విద్యార్థులను ఈ గ్రామాలకు ఎంపిక చేయడమైనదని తెలియజేశారు.గ్రామ సర్పంచి బొలగాని అరుణ కుమారి సుబ్బారావు గ్రామ సర్పంచ్ కుంట అనూష ప్రసన్నరాజు సొసైటీ పర్సనల్ ఇంచార్జ్ దేవేందర్ రాజు అభ్యుదయ రైతులు తేనె భాష ,వి.ఎస్.ఎన్. రాజు, వ్యవసాయ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సత్కరించిన మార్కెట్ యార్డ్ పాలక మండలి సభ్యులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం మార్కెట్ యార్డ్ నూతన పాలకమండలి చైర్మన్ మీర్జా షంషీర్ అలీబేగ్, వైస్ చైర్మన్ పానుగంటి మురళి, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ముఖ్య నాయకులు తదితరులు ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఎమ్మెల్యే కె.పి.నాగార్జున రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు. మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ కమి టీ సభ్యులు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ను పరిశీలించిన కనిగిరి ఆర్డిఓ జాన్ రిక్విన్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుడిపాటిపల్లి గణేష్ పల్లి రామ గోపాలపురం కంకణపాడు గ్రామాల్లో మంగళవారం నాడు పోలింగ్ బూతులను కనిగిరి ఆర్డిఓ పాలపర్తి జాన్ రిక్విన్, తాసిల్దార్ వాసు, సచివాలయం సర్వేయర్ శివ పరిశీలించారు. ఓటర్లు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఆ పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. ఓటర్లు ఇబ్బంది పడకుండా ఓటు వినియోగించుటకు అనుకూలంగా ఉందా లేదా అని పరిశీలించారు.

## పింఛన్ దారులకు దుప్పట్లు పంపిణీ చేసిన కోన

పిట్టలవానిపాలెంమేజర్ న్యూస్: మండలంలోని ఖాజీపాలెం గ్రామంలో కోన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక గ్రామ సచివాలయం వద్ద సామాజిక పింఛన్దారులకు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కుంటం అనూష ప్రసన్నరాజు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దెందుకూరి రామరాజు మండల కన్వీనర్ లీల శ్రీనివాసరెడ్డి సర్పంచులు గ్రామ ప్రజలు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాపూజీ 76వ వర్ధంతి వేడుకలు.

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ జీ 76వ వర్ధంతి వేడుకలు మంగళవారం మండల పరిధిలో ఘనంగా జరిగాయి.ప్రభుత్వ కార్యాలయాలలో,ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో గాంధీజీ చిత్రపటాలకు పలువురు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.తెలుగుదేశం

**పార్టీ కార్యాలయంలో:**

భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాలు వేసిన వారిలో తూనుగుంట్ల సాయి బాబా, కుక్కల వెంకటేశ్వరరావు,బట్టు మ ల్లికార్జునరావు,యడ్ల జయ సీలరావు,డొక్కు శ్రీనివాసరావు,లంకా ప్రసాద్, అదిన బసవపున్నయ్య,కంభం సుధీర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.